


# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY









SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 176 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ శుక్రవారం 7 మార్చి 2025 పేజీలు : 12 వెల : 2/-


## స్పామ్ కాల్స్ కట్టడి



### రోజుకు 13 మిలియన్ల కాల్స్ బ్లాక్

న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ : దేశంలో యూజర్లకు వచ్చే స్పామ్ కాల్స్ సమస్యను మరింత సమర్థవంతంగా పరిష్క రించేందుకు టెలికాం రెగ్యులేటర్‌తో కలిసి టెలికమ్యూనికేషన్ల శాఖ మరింత చురుగ్గా పనిచేస్తోంది. ఈ క్రమంలో కొత్త విధా నాలను అమలు చేయడం, అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిం చడం వంటి అనేక

మిగతా 2

ఎంఎస్ఎంఈల రుణాల కోసం

## 'కొత్త క్రెడిట్ అసెస్‌మెంట్ మోడల్'

### ప్రారంభించిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్



విశాఖపట్నం, విశ్వంవాయిస్ న్యూస్ : కేంద్ర ఆర్థిక & కార్పొరేట్ వ్యవహారాల మంత్రి నిర్మల సీతారామన్, 'సూక్ష్మ, చిన్న & మధ్య తరహా సంస్థలు (ఎంఎస్ఎంఈలు) కోసం ఆన్‌లైన్ డేటాబేస్ ఆధారిత 'కొత్త క్రెడిట్ అసెస్‌మెంట్ మోడల్'ను ప్రారంభించారు. ప్రభుత్వ రంగ బ్యాంకులు (పీఎస్‌బీలు),

మిగతా 2

మహిళల ఉచిత బస్సు ప్రయాణం

## జిల్లాలకే పరిమితం కానుందా?



అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ : ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఎన్నికల ముందు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పైన హామీ ఇచ్చారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. కూటమి

మిగతా 2


ఆ పుస్తకం రాయడం

## అంత ఈజీ కాదు



విశాఖపట్నం, విశ్వం వాయిస్ న్యూస్ : తెలుగు భాషలో ప్రపంచ చరిత్ర పుస్తకం ఆవిష్కరణ హర్షణీయమని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. విశాఖ గీతం యూని వర్సిటీలో దగ్గు బాటి వెంకటేశ్వరరావు రచించిన ప్రపంచ చరిత్ర పుస్తకావిష్కరణ కార్యక్రమంలో వెంకయ్య పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మన గుర్తింపునకు చరిత్ర అనేది ఒక పునాది అని తెలిపారు. ప్రపంచ చరిత్రను పుస్తకంగా రాయడం అంత తేలికేమీ కాదన్నారు. ఎన్టీఆర్ నటన గురించి పుస్తకం రాయ డం కూడా సాధ్యమయ్యే పని కాదన్నారు. వివిధ సంఘటనల క్రమేణా ఎలా మారాయో చరిత్ర చెబుతుందని తెలిపారు. రాజకీ యాలు, ఆర్థికశాస్త్రం, మానవ సమాజంలోని అన్ని అంశాలు చరిత్ర చెబుతుందని చెప్పారు. చరిత్ర ద్వారా అన్ని

మిగతా 2



## అందరూ చదవాల్సిన ప్రపంచ చరిత్ర

దగ్గుబాటి వెంకటేశ్వరరావు మా కుటుంబంలో విశిష్టమైన వ్యక్తి

ప్రజలు మెచ్చుకునే ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ విధానాలు

తెలుగుజాతి అగ్రభాగాన ఉండాలన్నదే నా ఆశయం

భారీ లక్ష్యాలను సాధించి రాష్ట్ర భవిష్యత్‌ను మార్చాలన్నది నా కల

ముఖ్యమంత్రి చంద్రబాబు

విశాఖపట్నం, విశ్వంవాయిస్ న్యూస్ : కొన్నివేల సంవత్సరాల మానవ పరిణామ క్రమాన్ని, ప్రపంచ చరిత్రను పుస్తక రూపం లో తెలుగులో రచించడం అద్భుత ప్రయ త్నం. చరిత్రను ప్రతి ఒక్కరూ చదవాలి. దగ్గుబాటి వెంకటేశ్వరావు పుస్తకం రాస్తారని నేను అనుకోలేదు. స్వతహాగా రచయిత

మిగతా 2

పిల్లల్లో విద్యాపరంగా

## ఒత్తడి తగ్గాలి

### మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యలు



అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ : కళాశాల విద్యార్థుల ఆత్మహత్యలపై శాసన మండలిలో వైసీపీ ఎమ్మెల్సీలు ప్రశ్నించారు. వారి ప్రశ్నలకు మంత్రి నారా లోకేష్ సమాధా నం ఇచ్చారు. విద్యాసంస్థల్లో పిల్లలు ఆత్మ హత్యలు చేసుకోవడం బాధా కరమని అన్నారు. పలుసమస్యలతో పిల్లలు ఆత్మహత్యలు చేసు కుంటున్నారని చెప్పారు. ర్యాగింగ్, ఒత్తిడి, ఫీజుల చెల్లింపు వల్ల ఎక్కువగా పిల్లలు ఆత్మ హత్యలకు కారణాలవు తున్నాయన్నారు. పాఠశాల విద్యలోనూ మానసికంగా వేధిస్తున్నా రనే అంశాలు వెలుగులోకి వస్తున్నాయని చెప్పారు. ఆత్మహత్యల నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి నారా లోకేష్ తెలిపారు. స్కూళ్లలో ప్రత్యేకంగా

మిగతా 2

ఎన్టీఆర్ ట్రస్ట్ అభివృద్ధే

## ముందున్న లక్ష్యం

### నారా భువనేశ్వరి



విజయవాడ, విశ్వంవాయిస్ న్యూస్ : విజయవాడలో ఎన్టీఆర్ ట్రస్టు భవన్ నిర్మాణానికి ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువ నేశ్వరి గురు వారం ఉదయం శంఖు స్థాపన చేశారు. స్థానిక సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శంకుస్థాపన కార్యక్రమంలో భువనేశ్వరి పాల్గొన్నారు. విజయవాడ టీచర్స్ కాలనీలోని సాయిబాబా గుడి వీధిలో 600 గజాల స్థలంలో భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ మెమోరియల్

మిగతా 2



## గంజాయి విక్రయిస్తే కఠిన చర్యలు

### హోంమంత్రి స్ట్రాంగ్ వార్నింగ్


అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ : ఏపీ శాసమండలిలో మాదక ద్రవ్యాల వినియోగంపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. గంజాయిపై ఉక్కు పాదం మోపుతామని మొట్టమొదటి టార్గెట్‌గా పెట్టుకొని ముందుకు వెళ్తున్నామని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గంజాయి నియంత్రణ కోసం ఈగల్ వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. గత ప్రభుత్వంలో సీఎం ఇంటి దగ్గరే గంజాయి తాగి అత్యాచారం చేస్తే కనీసం నిందితులను గుర్తించే పరిస్థితి లేకుండా ఉన్నాయని మండిపడ్డారు. 2021 దేశ వ్యాప్తంగా 7 లక్షల 40 వేల గంజాయి దొరికితే అందులో 2 లక్షల గంజాయి ఏపీలో పట్టుపడిందని వెల్లడించారు.డ్రోన్ కార్పొరేషన్‌తో డ్రోన్‌లు వాడకం తీసుకొచ్చామని తెలిపారు. డ్రోన్ వస్తే పోలీసులు వస్తారని అనేక ప్రాంతాల్లో స్వయంగా గంజాయి పండిస్తున్న వాళ్లే ధ్వంసం చేసు కుంటున్న పరిస్థితులు ఉన్నాయన్నారు. గంజాయి సాగు అనేది 90% వరకు తగ్గిపోయిందని తెలిపారు. నార్కోటిక్ చట్టం ప్రకారం సాగు చేసిన, అమ్మిన, దానిని ప్రేరేపించిన, దానిని ఉపయోగించిన

మిగతా 2

మిస్టర్ క్లీన్ అనే పదానికి నిర్వచనంగా

## ఎమ్మెల్యే నల్లమిల్లి

### పితృవాక్య పరిపాలకుడు శ్రీరాముడు.ఆశ్రిత జన రక్షకుడు శ్రీకృష్ణుడు



అనపర్తి, విశ్వంవాయిస్ కథనం : తండ్రి మాట కోసం అడవుల బాట పట్టాడు అలనాడు అయోధ్య రాముడు. తండ్రి మూలారెడ్డి కోరిక మేరకు తనకు ఆసక్తి లేకపోయినా రాజకీయ రంగంలోకి అడుగుపెట్టారు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. తనను నమ్ముకున్న వారిని దగ్గరుండి కురుక్షేత్రంలో గెలిపించాడు అలనాడు ద్వాపర కృష్ణుడు. తన తండ్రి వెంట నడచిన క్యాడర్ రక్షణ కోసం తన జీవితాన్ని అంకితం చేసాడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి నమ్ముకున్న క్యాడర్ ని రక్షించుకోవాలన్న మూలారెడ్డి ఆశయసాధన కోసం రాజకీయరంగంలోకి అడుగుపెట్టిన ఆయన తనయుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తొలిసారి శాసనసభ్యులుగా నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపి అందరి ప్రశంసలు అందుకున్నాడు. ప్రతిపక్షంలో ప్రాణాలకు ఒడ్డి మరీ అధికార పార్టీ దౌర్జన్యాలపై పోరాడి క్యాడర్ ని రక్షించుకున్నాడు. ఇక రెండోసారి శాసనసభ్యులుగా గెలిచిన నల్లమిల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడుతున్న తీరు గురించి ప్రశంసించని వారు లేరు. మరోప్రక్క మిస్టర్ క్లీన్ అంటూ పత్రికలు ఆయనను ఆకాశానికెత్తుతున్నాయి. ఒక్కసారి ఎమ్మెల్యే అయితే చాలు తరాతరాలు సెట్ చేసుకోవచ్చు అనే దృక్పధంతో నేటి నాయకులు ఉన్న రోజులివి. ఇప్పటికి 6 టెర్మ్ల అధికారం చేపట్టినా మూలారెడ్డి కుటుంబం రాజకీయాలలో పైసా సంపాదించుకున్న దాఖలాలు లేవు. ఇపుడు 6 వ సారైనా ఆర్థికంగా సెట్ చేసుకోండి అని చెప్పే శ్రేయోభిలాషుల సూచనలు సైతం తోసిరాజని అవినీతికి ఆమడదూరంలో ఉంటున్నారు నల్లమిల్లి 2014-19 హయాంలో జరిగిన తప్పుడు ప్రచారాల దృష్ట్యా ఈ పర్యాయం అలాంటి వాటికి

మిగతా 2

మార్చి 8 నుంచి పి 4 సర్వే పనులు

## సమర్థవంతంగా చేపట్టాలి

### మార్చి 18కి సర్వే పూర్తి చేసి, 21 నాటికి గ్రామ సభలో జాబిత ప్రదర్శించాలి : కలక్టర్ పి ప్రశాంతి



రాజమహేంద్రవరం విశ్వం వాయిస్ న్యూస్: జిల్లాను ప్రగతిపథంలో ముందుకు నడిపేందుకు పి 4 విధానాన్ని మార్చి 8 నుంచి సమర్ధవంతంగా చేపట్టడం జరుగుతోందని, ఎన్నికల కోడ్ వలన రెండో దశలో జిల్లాలో సర్వే ప్రక్రియా రెండో శనివారం నాడు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియా చేశారు. గురువారం ఉదయం స్థానిక జిల్లా కలెక్టరేట్ నుంచి పి 4 పై జిల్లా , డివిజన్ , మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, ప్రజల, ప్రభుత్వా, ప్రవేటు భాగస్వామ్యం తో పీ 4 కార్యక్రమాన్ని చేపట్టడం కోసం మార్చి 8 నుంచీ క్షేత్ర స్థాయిలో సర్వే ప్రక్రియ చేపట్టవలసి ఉంటుందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు . ఎన్నికల నియమావళి మేరకు రెండో దశలో

మిగతా 2

పోలీస్ శాఖ మహిళల రక్షణకు

## అధిక ప్రాధాన్యత

### మంచి లక్ష్యంతో ఉన్నత స్థాయికు ఎదిగాలి..ప్రజలకు సేవలందించాలి

### ఏ.ఎస్.పి (అడ్మిన్) మురళీకృష్ణ

### అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో ఓపెన్ హౌస్ ,ఉచిత దంత వైద్య శిబిరం

### పోలీసు శాఖకు సంబంధించిన పలువిషయాలపై విద్యార్థులకు అవగాహన





రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారి యొక్క ఉత్తర్వులు నేపథ్యంలో, మహిళా దినోత్సవం వారోత్సవాలలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయం నందు అడిషనల్ యస్.పి.(అడ్మిన్) ఎన్ బి ఎం మురళీకృష్ణ ఆధ్వర్యంలో దాదాపు 300 మంది స్కూల్, కాలేజీ విద్యార్థులకు ఓపెన్ హౌస్,ఉచిత దంత వైద్య శిబిరం ఏర్పాటు చేసినారు. ఓపెన్ హౌస్ కార్యక్రమంలో, జిల్లా పోలీసు కార్యాలయంలో ఉండే రిసెప్షన్ సెంటర్, కమ్యూనికేషన్ పిహెచ్ ఎఫ్ సెట్, పోలీసు వారు ఉపయోగించే ఆయుధాలు, ఎల్ హెచ్ ఎం ఎస్, బాడీ వార్న్ కెమెరాస్, డ్రోన్స్, డాగ్ స్క్వాడ్ బృందాల పనితీరు, సోషల్ మీడియా అండ్ సైబర్ క్రైమ్ అవేర్నెస్ వీడియోలు, క్లూస్ టీం పరికరాల పని తీరు,పోలీసు శాఖకు సంబంధించిన పలు విషయాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) మాట్లాడుతూ మహిళా చట్టాలు, ఫోక్సో యాక్ట్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, సామాజిక మాధ్యమాలు, సైబర్ క్రైమ్స్ పై తీసుకోవలసిన జాగ్రత్తలు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. మంచి

మిగతా 2

# ఎడిటర్ వాయిస్

## వికటించిన న్యాయం

వందేళ్ళ చరిత్ర ఉన్న తమిళ మీడియా సంస్థ వికటన్‌కు మద్రాస్ హైకోర్టులో తాత్కాలిక ఉపశమనం దక్కింది. ఈ మ్యాగ్‌జైన్ వెబ్‌సైట్‌ను అన్‌బ్లాక్ చేయాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని గురువారం న్యాయమూర్తి ఆదేశించారు. అయితే, ఏ కార్టూన్ కారణంగా కేంద్ర ప్రభుత్వం ఆగ్రహంతో సదరు సంస్థ వెబ్‌సైట్‌ను బ్లాక్‌చేసిందో, ఆ కార్టూన్‌ను తీసివేయాలన్న ముందస్తు షరతు ఇందులో ఉంది. షరతుకు అంగీకరించిన పక్షంలోనే, సదరు వెబ్‌సైట్ మళ్ళీ తెరమీద ప్రత్యక్షమవుతుందన్న ఈ ఆదేశాలు మధ్యంతరం కావచ్చును, అంతిమతీర్పు మిగిలే ఉండవచ్చు. కానీ, న్యాయస్థానం ఇలా అతిజాగ్రత్తగా వ్యవహరించడం మిగతా మీడియా సంస్థలకు ఉత్తేజాన్నిచ్చే అంశమైతే కాదు. అక్రమవలసదారులంటూ కాళ్ళకూ చేతులకూ గొలుసులు కట్టి, మొఖానికి మాస్కులు పెట్టి అమెరికా తన విమానాల్లో మన పౌరులను పంజాబ్‌లో దించేసినందుకు దేశం యావత్తూ బాధపడింది, అవమానపడింది. ఇంత అమానుషంగా, అగౌరవంగా వ్యవహరించడాన్ని ప్రశ్నించకపోతే ఎలా? అని విపక్షాలు ప్రభుత్వాన్ని విమర్శించాయి. ప్రభుత్వం మౌనంగా ఉండటం సరికాదని తప్పుబట్టాయి. ఆవేదనని అమెరికా సర్కారుకు తెలియచేశామని, అయితే, అక్రమార్కులను అలా గొలుసులు కట్టి పంపడం వాళ్ళ విధానమని మన ప్రభుత్వం వ్యాఖ్యానించింది. ఈ వివరణ మన పరువు మరింత దిగజార్చేట్టు ఉన్నదని మళ్ళీ విపక్షాలు తప్పుబట్టాయి. ఈ నేపథ్యంలో, ప్రధాని మోదీ అమెరికా పర్యటన జరిగింది. భేటీలో ఈ అంశాన్ని మోదీ ప్రస్తావించకపోవడంపైన కూడా విమర్శలు వచ్చాయి. ట్రంప్ పక్కనే మోదీ గొలుసులతో కూర్చుని ఉన్న ఈ కార్టూన్ తమిళనాడు బీజేపీ అధినేత అన్నామలైకి ఆగ్రహం కలిగించింది. వికటన్ మ్యాగజైన్ డీఎంకేకు ప్రచారసాధనంలాగా తయారైందని, ప్రధానికి వ్యతిరేకంగా నిరాధారమైన కథనాలు ప్రచురిస్తోందని ఆయన ఓ ఫిర్యాదు సంధించారు. అది ఢిల్లీ చేరిన కొద్దిగంటల్లోనే సదరు సంస్థ వెబ్‌సైట్, దాని యాప్‌లు పనిచేయడం మానేశాయి. కార్టూన్ ఫిబ్రవరి 10న ప్రచురితమైతే, ఐదు రోజుల అనంతరం కేంద్రప్రభుత్వం తన వెబ్‌సైట్ బ్లాక్ చేసిందనీ, ఫిబ్రవరి 25వరకూ తనకు అధికారికంగా సమాచారమివ్వలేదని వికటన్ వాదన.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటిపేజీ తరువాయి)

## స్పామ్ కాల్స్ కట్టడి

మార్గాలను అన్వేషిస్తున్నారు. దీంతోపాటు ప్రజల్లో అవగాహన పెంచేందుకు, కాల్ కనెక్ట్ అయ్యే ముందు మూడు నెలల పాటు రింగ్‌టోన్ సందేశాలను అమలు చేయాలని టెలికాం ఆపరేటర్లకు సూచించారు. ఈ నేపథ్యంలో ప్రతిరోజూ 13 మిలియన్ల స్పామ్ కాల్‌లను నిరోధించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర మంత్రి జ్యోతిరా దిత్య సింధియా తెలిపారు. స్పెయిన్ బార్సిలోనాలో జరిగిన మొబైల్ వరల్డ్ కాంగ్రెస్‌లో పాల్గొన్న కేంద్ర మంత్రి సింధియా.. టెలికమ్యూనికేషన్ల శాఖ స్థాపించిన సంచార్ సాథి పోర్టల్ గురించి ప్రస్తావించారు. ఈ పోర్టల్ ద్వారా ఇప్పటికే అడ్డుకున్న నకిలీ కాల్స్, దొంగిలించబడిన మొబైల్ పరికరాల రికవరీకి సంబంధించిన గణాంకాలను పంచుకున్నారు. సైబర్ మోసానికి సంబంధించి 26 మిలియన్ల కాల్స్ సంచార్ సాథి పోర్టల్ విజయవంతంగా బ్లాక్ చేసిందని సింధియా తెలిపారు. దీంతోపాటు ఈ పోర్టల్ దొంగిలించబడిన 16 మిలియన్ల ఫోన్లను గుర్తించడంలో సహాయపడిందన్నారు కేంద్ర మంత్రి. ఇది 86 శాతం స్పూఫ్ లేదా నకిలీ కాల్‌లను గుర్తించి బ్లాక్ చేస్తుందని తెలిపారు.

స్పామ్ కాల్స్‌పై అవగాహన పెంపు

ఈ క్రమంలో ప్రజల్లో స్పామ్ కాల్స్ గురించి అవగాహన కల్పించడానికి టెలికాం శాఖ ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమాలు ప్రజలకు నకిలీ కాల్స్‌ను ఎలా గుర్తించాలి, వాటి నుంచి ఎలా రక్షించుకోవాలనేది తెలియజేస్తుంది. కాల్ కనెక్ట్ అయ్యే ముందు అవగాహన సందేశాలను వినియోగదారులకు అందించడం ద్వారా, ప్రజలు స్పామ్ కాల్స్ గురించి ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండే అవకాశముంది.

## 'కొత్త క్రెడిట్ అసెస్‌మెంట్ మోడల్'

ఎంఎస్‌ఎంఈలకు రుణాలు మంజూరు చేసేందుకు థర్డ్ పార్టీ మదింపులపై ఆధారపడకుండా, అంతర్గత మదింపు సామర్థ్యాన్ని పెంచుకుంటా యని 2024-25 కేంద్ర బడ్జెట్‌లో సీతారామన్ ప్రకటించారు. ఎంఎస్‌ఎంఈల ఆన్‌లైన్ డేటాబేస్ స్కోరింగ్ ఆధారంగా, ప్రభుత్వ రంగ బ్యాంకులు 'కొత్త క్రెడిట్ అసెస్‌మెంట్ మోడల్'ను అభివృద్ధి చేస్తాయి. విశాఖపట్నంలో జరిగిన బడ్జెట్-అనం˘ర ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న ఆర్థిక మంత్రి సీతారామన్, 'కొత్త క్రెడిట్ అసెస్‌మెంట్ మోడల్'ను ఆవిష్కరించారు. కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ 'కొత్త క్రెడిట్ అసెస్‌మెంట్ మోడల్', వ్యవస్థలో అందుబాటు లో ఉన్న డిజిటలీకరించిన & ధృవీకరించదగిన సమాచారాన్ని ఉపయోగించుకుంటుంది. ఇప్పటి కే ఉన్న & కొత్త ఎంఎస్‌ఎంఈ రుణగ్రహీతల విషయంలో అన్ని రుణ దరఖాస్తులపై నిర్ణయం తీసుకోవడంతో పాటు, నమూనా-ఆధారిత మదిం పు అంచనాను ఉపయోగించి ఎంఎస్‌ఎంఈల కు రుణ అంచనాలను స్వయంచాలితం చేస్తుంది. ఈ విధానంలో, నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్‌ను ఉపయోగించి పేరు, పాన్ ప్రామాణీకరణబీ వన్-టైమ్ పాస్‌వర్డ్ ద్వారా మొబైల్ & ఇ-మెయిల్ ధృవీకరణబీ సర్వీస్ ప్రొవైడర్ల ద్వారా జీఎస్‌టీ డేటా అప్లికేషన్ ప్రోగ్రామింగ్ ఇంటర్‌ఫేస్‌బీ ఖాతా అగ్రిగేటర్ల ద్వారా బ్యాంక్ స్టేట్‌మెంట్ విశ్లేషణబీ ఆదాయ పన్ను రిటర్న్ అప్‌లోడ్ & ధృవీకరణబీ సీఐసీలను ఉపయోగించి ఏపీఐ- ఆధారిత వాణిజ్య & వినియోగదారుల బ్యూరో సమాచారాన్ని పొందడం, తగిన శ్రద్ధ వహించడంబీ మోసాన్ని గుర్తించడం, ఏపీఐల ద్వారా తనిఖీలు చేయడం వంటివి ఈ చర్యల్లో ఉంటాయి. దీనివల్ల కాగితపు పని & శాఖల భౌతిక సందర్శనల అవసరం ఉండదు. డిజిటల్ మాధ్యమం ద్వారా తక్షణ సూత్రప్రాయ ఆమోదం, రుణ ప్రతిపాదనలను సజావుగా ప్రాసెస్ చేయడం, సరళమైన ఎండ్-టు-ఎండ్ ప్రక్రియ, కార్యాచరణ & సేవల సమయం తగ్గడం, సమాచార ఆధారిత నిష్పాక్షిక రుణ నిర్ణయాలు సాధ్యమవుతాయి. 'సూక్ష్మ & చిన్న పరిశ్రమల కోసం క్రెడిట్ గ్యారెంటీ ఫండ్ ట్రస్ట్ కింద' మంజూరు చేసే రుణాలకు ఎటువంటి పూచీకత్తు అందించాల్సిన అవసరం లేదు. ఆస్తి లేదా టర్నోవర్ ప్రమాణాల ఆధారంగా రుణ అర్హతను నిర్ణయించే సాంప్రదాయ మదింపుతో పోలిస్తే, ఆన్‌లైన్ డేటాబేస్ ఆధారిత కొత్త నమూనా ఎంఎస్‌ఎంఈల కోసం రుణ మదింపు విధానాన్ని గణనీయంగా మెరుగుపరుస్తుందని భావిస్తున్నారు.

## జిల్లాలకే పరిమితం కానుందా?

ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ పథకం అమలు పైన ఆర్టీసీ అధికారులు నివేదిక ఇచ్చారు. ఆ తరువాత మంత్రులతో అధ్యయనం కోసం మరో కమిటీ నియమించారు. కాగా, ఈ పథకం అమలు పైన తాజాగా ప్రభుత్వం శాసన మండలి లో స్పష్టత ఇచ్చింది. జిల్లాలకే పరిమితం చేస్తున్నట్లు వెల్లడించింది.

మహిళలకు ఉచిత బస్సు : ఏపీలో సూపర్ సిక్స్ పథకాల అమలు విషయంలో ప్రభుత్వం మరో నిర్ణయం తీసుకుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఉచిత వంట గ్యాస్ సిలిండర్ల పథకం అమల్లోకి తీసు కుచ్చింది. తాజాగా 2025-26 బడ్జెట్ లో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాల కోసం నిధులు కేటాయించింది. మే నెలలో తల్లికి వందనం అమలు చేయాలని నిర్ణయించింది. అదే విధంగా పీఎం కిసాన్ పథకం కింద అందే రూ 6 వేలు మినహాయించి ఒక్కో రైతుకు రూ 14 వేలు చొప్పున రైతుల ఖాతాల్లో నిధులు జమ చేస్తామని ప్రభుత్వం వెల్లడించింది. మే నెలలో ఈ రెండు పథకాల అమలు దిశగా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

**మంత్రి ప్రకటన :** ఇదే సమయంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పైన తాజాగా శాసన మండలిలో స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి స్పష్టత ఇచ్చారు. రాష్ట్రప్రభుత్వం మహిళల కోసం ప్రవేశపెట్టనున్న ఉచిత బస్సు ప్రయాణం కేవలం జిల్లాలకు మాత్రమే పరిమితమని వెల్లడించా రు. శాసనమండలిలో బడ్జెట్‌పై జరిగిన చర్చ సందర్భంగా వైసిపి సభ్యులు పివి సూర్యనారాయణ రాజు ఉచిత బస్సు అంశం ప్రస్తావించారు. దీనికి సమాధానంగా మంత్రి స్పందిస్తూ ఎన్నికల సమయంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తామని చెప్పామని.. ఇప్పుడు దీని అమలు పైన స్పష్టత ఇస్తున్నట్లు వివరించారు.

**జిల్లా పరిధిలోనే :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆర్టీసీ అధికారులు ఈ పథకం అమలు కోసం ఆర్టీసీలో కొత్త బస్సులతో పాటుగా సిబ్బంది అవసరం గురించి నివేదిక ఇచ్చారు. ముగ్గురు మంత్రులతో ఏపీ ప్రభుత్వం కమిటీ వేసింది. పథకం అమలు చేస్తున్న తెలంగాణ, ఢిల్లీ, కర్ణాటకలో అధ్యయనం చేసారు. ఆర్థికంగా భారం, ప్రయాణీకుల నుంచి వస్తున్న స్పందన, పథకం అమల్లో సమస్యల గురించి ఆరా తీసారు. రానున్న ఉగాది నుంచి ఈ పథకం అమలు చేసేలా ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు ప్రచారం సాగింది.

## అంత ఈజీ కాదు

తెలుసుకుని భవిష్యత్‌లో ముందుకెళ్లాలని ఆయన అన్నారు. చరిత్రను సరిగా నమోదు చేయడం చాలా అవసరమని చెప్పుకొచ్చారు. భారత దేశ చరిత్ర వక్రీకరణకు గురైందన్నారు. ప్రపంచ చరిత్రలో జరిగిన పరిణామక్రమాన్ని సరళమైన భాషలో తీసుకురావడం ముదావహమని పేర్కొన్నారు. "నేను ప్రస్తుతం రాజకీయాల్లో లేను. నేను పదవి విరమణ చేశానే కానీ పెదవి విరమణ చేయలేదు" అని అన్నారు. మాతృభాషలో విద్యను ప్రోత్సహించాలని తెలిపారు. ముందు మాతృభాషను అందరూ నేర్చుకోవాలని సూచించారు. మాతృభాష కళ్ల వంటిది.. ఆంగ్ల భాష కళ్లద్దాల వంటిదని మాజీ ఉపరాష్ట్ర పతి వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ హాజరయ్యారు.

## ముందున్న లక్ష్యం

ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి మాట్లాడుతూ.. ఐదంతస్థుల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయడం చాలా సంతోషంగా ఉందని.. సమాజానికి ఏది అవసరమో, సేవ భావంతో అది చేసేందుకు ఎన్టీఆర్ ట్రస్టు ఎప్పుడూ ముందు ఉంటుందని తెలిపారు. ప్రజలకు ఏదైతే చెప్పామో అది చేసి చూపటమే ఎన్టీఆర్ ట్రస్ట్ లక్ష్యమని పేర్కొన్నారు. రక్తదానం తో పాటు తలసేమియా వ్యాధితో బాధపడే చిన్నారులను ఆదుకునే లక్ష్యంతో ఇక్కడ సేవలు అందిస్తామని భువనేశ్వరి స్పష్టం చేశారు. అత్యవసర వైద్య సేవకు ట్రస్టు తలుపులు ఎప్పుడు కొట్టినా 24 గంటలూ అందుబాటులో ఉంటామన్నారు. ఫిబ్రవరి 2026లో విజయవాడలో ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలు అందుబాటులోకి వస్తాయని నారా భువనేశ్వరి చెప్పారు. విద్య, వైద్య సేవా కార్యక్రమాలు రాష్ట్రంలో మరింత విస్తృతం చేసే లక్ష్యంతో భవన నిర్మాణం చేపడతామన్నారు. సమాజానికి తిరిగి ఇవ్వాలని దాతృత్వం చాటుకునే వారు తమతో చేతులు కలపాలని కోరుతున్నామన్నారు. 25 ఏళ్లుగా నిరంతర సేవలు అందిస్తున్నామని, ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా హైదరాబాద్‌లో ప్రారంభమైన ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలు వివిధ ప్రాంతాలకు విస్తరిస్తున్నామన్నారు. నైపుణ్యం శిక్షణ ద్వారా మహిళలు, నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. నిరుపేద విద్యార్థులు ఎందరికో ఉచిత విద్య ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా అందిస్తున్నామని, ఎప్పుడు ఎక్కడ విపత్తులు వచ్చినా సేవలు అందించేందుకు ఎన్టీఆర్ ట్రస్ట్ ఎప్పుడూ ముందుంటోందని పేర్కొన్నారు. న్యూట్రిఫుల్ యాప్ ద్వారా డైట్ వివరాలు అందిస్తున్నామని, రక్తదానాన్ని ప్రతీ ఒక్కరూ అలవాటుగా మార్చుకోవాలని కోరుతున్నానని నారా భువనేశ్వరి అన్నారు.

ఎన్టీఆర్ ట్రస్టు భవన్ శంకుస్థాపన.. భువనేశ్వరి పూజలు..

నగరంలో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు భవన్ శంకుస్థాపన గురువారం ఉదయం జరిగింది. ఈ కార్యక్రమానికి నారా భువనేశ్వరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె ప్రత్యేక పూజలు చేశారు. బెజవాడలో 16వ జాతీయ రహదారి వెంబడి ఎల్ఈపీఎల్ మాల్ పక్కన, సాయిబాబా టెంపుల్ రోడ్డు జంక్షన్‌లో జీప్లస్5 విధానంలో అధునాతనంగా ఈ భవనం నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. విజయవాడ: నగరంలో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు భవన్ శంకుస్థాపన గురువారం ఉదయం జరిగింది. ఈ కార్యక్రమానికి నారా భువనేశ్వరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె ప్రత్యేక పూజలు చేశారు. బెజవాడలో 16వ జాతీయ రహదారి వెంబడి ఎల్ఈపీఎల్ మాల్ పక్కన, సాయిబాబా టెంపుల్ రోడ్డు జంక్షన్‌లో జీప్లస్5 విధానంలో అధునాతనంగా ఈ భవనం నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

## ప్రపంచ చరిత్ర

కానటువంటి రచయిత దగ్గుబాటి వెంకటే శ్వరరావు. ఎవరూ రాయని విధంగా పుస్త కాన్ని రాశారు. ప్రతి ఇల్లు, ప్రతి లైబ్రరీలో ప్రపంచ చరిత్ర పుస్తకం ఉండాలి. సమ యం దొరికినప్పుడు నేను కూడా ఈ పుస్తకం పూర్తిగా చదువుతాను. నాటి ఆచారాలు, ఆహారపు అలవాట్లు, వ్యవసాయం వంటి అంశాలను పుస్తకంలో పొందుపరిచారు. లోతుకు వెళ్లి, సాధించాలనే తపన ఉంటేనే పుస్తకం రాయడం సాధ్యం అవుతుంది. యుద్ధాలు, సామ్రాజ్యాల ఆవిర్భావం, మత పెద్దల పెత్తనాలు, ఖండాల విభజన, బానిస వ్యవస్థ, అభివృద్ధి.. ఇలా ఏ విషయాన్ని వదిలిపెట్టకుండా ఈ పుస్తకంలో వెంకటేశ్వరావు ప్రస్తావించారు. భాష కళలు, వాస్తు, శిల్పం, భూ సంస్కరణలు, సామాజిక న్యాయం, భూస్వామ్య వ్యవస్థ, రాజులతో పాటు ఏపీలో ప్రజాపాలన గురించి కూడా వివరించారు. అచ్చుయంత్రం, సాంకేతిక విప్లవం, భవిష్యత్తులో ఏం జరుగుతోందో కూడా ముందుగానే ఊహించి తెలిపారు. ఇలాంటి మంచి పుస్తకం రాసిన వెంకటేశ్వరావును అభినందిస్తున్నాను. పుస్తకావిష్కరణ కార్యక్రమం ఆత్మీయ సమ్మేళనంగా ఉంది. మా కుటుంబం నుంచి మంచి రచయిత అధ్యయనం చేసి పుస్తకాన్ని సమాజానికి అందించారు' అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. మాజీమంత్రి, ఎంపీ దగ్గుబాటి వెంకటేశ్వరరావు రచించిన ప్రపంచ చరిత్ర పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమం విశాఖపట్నంలోని గీతం యూనివర్సిటీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

**మా కుటుంబంలో విశిష్టమైన వ్యక్తి వెంకటేశ్వరరావు :** దగ్గుబాటి వెంకటేశ్వరరావు నాకు తోడల్లుడు. మా కుటుంబంలో ఒక విశిష్టమైన వ్యక్తి. ప్రతి అంశాన్ని లోతుగా ఆలోచిస్తారు. మేమిద్దరం ఒక స్ఫూర్తినిచ్చే ఎన్టీఆర్ దగ్గర ఓనమాలు నేర్చుకున్నాం. ఎన్టీఆర్ మాకు అప్పగించిన బాధ్యతలు నిర్వర్తించేవారం. వెంకటేశ్వరరావు డాక్టరు... డాక్టరు చేశాక ప్రాక్టీస్ చేయాలి. కానీ మంత్రిగా ఉండి(నవ్వుతూ) డాక్టర్‌గా ప్రాక్టీస్ చేశారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా, పార్లమెంట్ సభ్యునిగా పనిచేశారు. అందరం ఏదో ఒకచోట తిరగాలని అనుకుంటాం గానీ పుస్తకం రాయాలని అనుకోం. మా కుటుంబంలో వెంకటేశ్వరరావు రిలాక్స్‌గా, జోవియల్‌గా ఉంటారు. ఇటీవల నన్ను కలిసినప్పుడు ఆయన్ను చూసి కొన్ని అనుమానాలను గురించి ప్రస్తావించాను. ఏ విధంగా సమయం గడిపి సంతోషంగా ఉంటున్నారని ప్రశ్నించాను. దానికి వెంకటేశ్వరరావు సమధానం చెప్తూ....ఉదయం బ్యాడ్మింటన్ ఆడుతాను, పిల్లలతో కాసేపు ఆడుకోవడం, స్నేహితులతో మాట్లాడటం, సాయంత్రం ఇంట్లో పిల్లలకు కథలు చెప్పి నిద్రపోతానని చెప్పారు. పేకాట కూడా ఆడతానని(నవ్వులు చిందిస్తూ) చెప్పారు. ఇప్పటికి వెంకటేశ్వరావు 5 పుస్తకాలు రాశారు. మొదటి పుస్తకం ఒక చరిత్రలో కొన్ని నిజాలు అని రాశారు. తర్వాత తెలుగువారి చరిత్ర-వేర్పాటువాదం, ప్రపంచతత్వం-నాయకత్వం, ప్రపంచ దేశాలు-పాలనా వ్యవస్థల అనే పుస్తకాలు రచించారు. ఇప్పుడు ప్రపంచ చరిత్ర పుస్తకం రాశారు. అగ్రదేశాలన్నీ యువరక్తం లేక బాధపడుతున్నాయి. టెక్నాలజీ ఉంది.. కానీ ఆపరేట్ చేసే మనుషులు లేని పరిస్థితి తలెత్తింది. కానీ భారతదేశం అదృష్టదేశం. మన దేశానికి కావాల్సినంత యువశక్తి ఉంది. చరిత్రను సృష్టించే అదృష్టం భారతదేశానికి వచ్చింది.' అని సీఎం చంద్రబాబు అన్నారు.

**వెంకయ్యనాయుడులో పవర్, పంచ్‌లు తగ్గలేదు :** '1978లో నేను, వెంకయ్య నాయుడు ఎమ్మెల్యేలుగా మొదటిసారి గెలిచాం. అప్పటికీ ఇప్పటికీ ఆయన పవర్ తగ్గలేదు... పంచులు పెరుగుతున్నాయి. ఎప్పుడూ అచ్చతెలుగులో మాట్లాడుతుంటారు. చిన్నకుంటుంబలో పుట్టి అంచలంచలుగా ఎదిగి ఉపరాష్ట్రపతి అయ్యారు. గీతం యూనివర్సిటీని గతంలో కూల్చాలని చూశారు. ఎంవీవీస్ మూర్తి ఒక చరిత్ర సృష్టించారు. గీతం యూనివర్సిటీని ఎందుకు నెలకొల్పాల్సి వచ్చిందని ఒకసారి అడిగాను. మా రెండో అబ్బాయికి కాలేజీలో సీటు ఇవ్వలేదు... అందుకే మంచి వ్యవస్థను పెడతాను అని ఛాలెంచ్ చేసి గీతం యూనివర్సిటీని పెట్టానని ఆయన నాకు చెప్పారు.' అని సీఎం చంద్రబాబు గుర్తు చేసుకున్నారు.

ఆత్మస్థైర్యాన్ని పోగొట్టుకోవడానికి సిద్ధంగా లేను

ఆర్థిక సంస్కరణలు 1991లో వచ్చాయి. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చారు. గతంలో అమెరికా బెస్ట్ అనేవారు... ఇప్పుడు ఇండియన్స్ బెస్ట్ అంటున్నారు. అందులో తెలుగువారు అగ్రభాగాన ఉన్నారు. అశ్రద్ధ లేకుండా కష్టపడితే వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర విజన్ సాకారమవుతుంది. నాలోని ఆత్మస్థైర్యాన్ని పోగొట్టుకోవడానికి నేను సిద్ధంగా లేను. నాలో ఓవర్ కాన్ఫిడెన్స్ ఉందని వెంకయ్యనాయుడు అన్నారు... ఓవర్ కాన్ఫిడెన్స్ మాత్రమే కాదు... బలమైన నమ్మకం ఉంది. దేశాన్ని మోదీ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చాలనుకున్నప్పుడు నా తెలుగుజాతి అగ్రభాగాన ఉండాలన్నది నా ఆశయం.' అని సీఎం ఉద్ఘాటించారు.

**ఇంకొంత ట్రీట్మెంట్ అవసరం :** మగవారికంటే మహిళలు బాగా పని చేస్తారు. నిర్మలా సీతారామన్ ఒక సాధారణ కుటుంబంలో జన్మించారు. బీజేపీలో ఒక్కో మెట్టు ఎక్కుతూ ఎదిగారు. 2014లో మొదటిసారి రాజ్యసభకు ఎంపీగా ఏపీ నుంచి ఎంపికై కేంద్రమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. నరేంద్రమోదీ ఆశయాల కోసం నిరంతరం పని చేస్తున్నారు. ప్రజలు మెచ్చుకునే ఆర్థిక మంత్రిగా కార్యక్రమాలు చేపట్టారు. వరుసగా 8వసారి కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. 2014 నాటికి 10వ స్థానంలో ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థను 5వ స్థానానికి తీసుకొచ్చారు. భవిష్యత్తులో 3వ స్థానానికి వస్తుంది. దీనికి మనమంతా అభినందించుకోవాల్సి ఉంది. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి కేంద్రం ఇచ్చిన మందులతో వెంటిలేటర్‌పై నుంచి బయటపడగలిగాం. పూర్తిగా కోలుకోవాలంటే ఇంకా కొంత చికిత్స అవసరం. రాష్ట్రాభివృద్ధికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సహకరిస్తున్నారు.' అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.

## ఒత్తడి తగ్గాలి

కౌన్సెలింగ్ చేసేందుకు చర్యలు తీసుకున్నామని మంత్రి నారా లోకేష్ అన్నారు. పిల్లల్లో విద్యాపరంగా ఒత్తిడి తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇంటర్మీడియట్ బోర్డులో సంస్కరణలు తీసుకువస్తున్నామని తెలిపారు. ఒక విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నా ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుంటుందన్నారు. ఆత్మహత్యలపై నివారణ చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రైవేటు పాఠశాలల యజమాన్యాలపైనా ఉందని చెప్పారు. ఆత్మహత్యల విషయమై ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఉందన్నారు. ప్రభుత్వం కంటే ప్రైవేటు విద్యాసంస్థలు బాగుంటాయనే ప్రచారం బయట ఉందని.. ఇది సరైనది కాదని చెప్పారు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలకు 12 లక్షల మంది పిల్లలు దూరమయ్యారని అన్నారు. చాలా మంది ప్రైవేటు విద్యా సంస్థలవైపు వెళ్తున్నారని చెప్పుకొచ్చారు.

## గంజాయి విక్రయిస్తే కఠిన చర్యలు

గంజాయి విషయంలో కఠినమైన చట్టాలు ఉన్నాయన్నారు. అనేక మంది వెనుకబడిన వర్గాల పిల్లలు ఈ కేసుల్లో ఇరుక్కున్న మాట వాస్తవమన్నారు. అన్ని డిపార్ట్‌మెంట్లలో గంజాయి నియంత్రణపై కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. గంజాయి నియంత్రణలో భాగంగా ఆస్తులు జప్తు కూడా చేస్తున్నామని తెలిపారు. దేశంలోనే మొట్టమొదటి కొకైన్ కేసు కూటమి ప్రభుత్వంలో కాదని.. 2021లో వైజాగ్‌లో మూడు గ్రాములకు సంబంధించి కొకైన్ కేసు నమోదు జరిగిందని చెప్పారు. 2025లో గుంటూరులో కొకైన్ కేసు నమోదు చేశామన్నారు. డ్రగ్ కంట్రోల్.. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ డిపార్ట్‌మెంట్‌లతో కోఆర్డినేషన్ చేస్తున్నామన్నారు. గంజాయికి అలవాటు పడిన వారిని మత్తు పదార్థాలకు బానిసలైన వారిని డీ అడిషన్ సెంటర్లకు పంపిస్తున్నామన్నారు. ఏపీలో సాగు తగ్గిన తర్వాత ఒడిస్సా నుంచి ఏపీకి ఎక్కువగా ట్రాన్స్‌పోర్టు అవుతుందన్నారు. 70 వేల కిలోల గంజాయిని ఒడిస్సా నుంచి వస్తున్న నేపథ్యంలో పట్టుకోవడం జరిగిందని.. దానిని స్మాష్ చేయడం జరిగిందన్నారు. ఒడిస్సా ప్రభుత్వంతో కూడా ఒక కోఆర్డినేషన్ మీటింగ్ ఏర్పాటు చేశామని తెలిపారు. తెలంగాణ, తమిళనాడు ప్రభుత్వాలతో కూడా కోఆర్డినేషన్ మీటింగ్లు ఏర్పాటు చేస్తున్నామని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే నల్లమిల్లి

అసలు అవకాశం ఇవ్వకూడదనే నిశ్చయంతో ఉన్నారు. నల్లమిల్లి. రాజకీయాలలో అభివృద్ధి పనులలో కమీషన్లు తీసుకుంటున్న నాయకులు ఉన్నారు అనేది బహిరంగ రహస్యమే కానీ నల్లమిల్లి అందుకు అతీతుడు. అధికారం చేపట్టిన ఈ 8 మాసాల టైంలో కోట్ల రూపాయిల నిధులతో అభివృద్ధి పనులు చేయిస్తున్నా ఒక్క పైసా కమీషన్ తీసుకోలేదు ఆయన. ఎవరు ఏ పని అడిగినా నయా పైసా ఆశించకుండా, తీసుకోకుండా చేస్తున్నారని క్యాడర్ మొత్తం కోడై కూస్తుంది. నియోజకవర్గంలో అక్రమ మైనింగ్ ఊసే లేదు. ఎవరైనా అలాంటి పనికి ఉపక్రమిస్తుంటే వద్దని ఖరాఖండిగా చెప్పేస్తున్నారు. గడచిన ఐదేళ్ళు వివిధ అంశాలలో వైకాపా ప్రముఖులు చేసిన దోపిడి చూసి విసుగెత్తిన ప్రజలు నల్లమిల్లి వైఖరి చూసి ఆశ్చర్యపోతున్నారు. ఇటీవల కొన్ని పత్రికలు నల్లమిల్లిని "మిస్టర్ క్లీన్" అని ప్రశంసించడం ఎంతమాత్రమూ అతిశయోక్తి కాదనిపిస్తుంది. ఇటీవల ఓ ఫంక్షనులో డబ్బు అంశంపై టాపిక్ వచ్చినపుడు "మీరు తీసుకోవడం లేదు. ఆశించే వారిని కూడా ఏమీ తీసుకోనీయడం లేదు దానివల్ల కొందరు గుర్రుగా ఉన్నారు సర్. మైనింగ్, లిక్కర్ వంటి వ్యాపారాలకు మీరు సపోర్టు చేయడం లేదు. ఆకారణం చేత కొందరు భవిష్యత్తులో మనకు దూరం అవుతారేమో" అని నేను అంటే దానికి ఆయన "మనం గత ఐదేళ్ళు వైయసార్ సిపి నాయకుల అవినీతిపై పోరాటం చేసాం. ప్రజలు మన మాట నమ్మి మనకు అండగా నిలిచారు. ఇపుడు తిరిగి మనం అవినీతిని ప్రోత్సహిస్తే ప్రజలలో నమ్మకం పోగొట్టుకుంటాం. మనలో డబ్బు ఆశించేవారు మొదట్లో మన వైఖరిని వ్యతిరేకించడం సహజం. కానీ కొన్ని రోజులకు వారందరూ మన సిద్ధాంతాలకు అలవాటు పడతారు. హర్షిస్తారు. లీగల్ గా కరెక్టుగా ఉన్న పనులు/వ్యాపారాలు చేసుకోడానికే మనవాళ్ళని ప్రోత్సహిద్దాం మనం. నన్ను, మన నాయకులను వేలెత్తి చూపే అవకాశం ఎవరికీ ఇవ్వకూడదు" అన్నారు ఆయన. ఆ క్షణంలో నేను ఆయనకు హ్యాట్సాప్ చెప్పకుండా ఉండలేకపోయాను. ఒక మహానుభావుడికి వారసుడిగా పుట్టి ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళడం కోసం కృషి చేస్తున్న శాసనసభ్యులు నల్లమిల్లి నిజంగా ధన్యుడు. జీవితంలో డబ్బే ప్రధానంగా ఉన్న నేటి సమాజంలో డబ్బు సంపాదన కంటే ప్రధానమైన అంశాలు చాలా ఉంటాయని నిరూపిస్తున్న నల్లమిల్లి రామకృష్ణారెడ్డి నిజంగా మిస్టర్ క్లీన్ , ఎవర్ గ్రీన్ గా ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలని కోరుకుంటూ.

## సమర్ధవంతంగా చేపట్టాలి

మన జిల్లాలో పి 4 సర్వే చేపట్టడం జరిగిందన్నారు. మార్చి 8 నుంచీ సచివాలయం సిబ్బంది ద్వారా 10 రోజుల కాల వ్యవధిలో సర్వే పూర్తి చెయ్యాలని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఆయా గ్రామంలో పేదల్లో పేదలు 20 శాతం మంది, ఆర్థికంగా అభివృద్ధి చెందినా 10 శాతం మందిని సర్వే ప్రక్రియా లో గుర్తించి వారి వివరాలు నమోదు చెయ్యాల్సి ఉంటుందన్నారు. ఎంపిక విధానంలో ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లిప్తత ధోరణి తో వ్యవహరించరాదని కలక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు. వ్యవధి తక్కువగా ఉన్నందున ప్రణాళికాబద్ధంగా సర్వే పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ పరంగా పీ-4 విధానం ద్వారా పేదలకు ఆర్థిక సాధికారిత చేకూర్చాల్సి ఉందన్నారు. జీవన ప్రమాణాల్లో అట్టడుగు స్థాయిలో ఉన్న 20 శాతం మందిని గుర్తించాలని సూచించారు. ప్రభుత్వం సూచించిన ప్రమాణాల మేరకు సర్వే చేపట్టాలన్నారు. ఆ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, నియోజకవర్గ మండల ప్రత్యేక అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. సర్వే య్నొక్క ముఖ్య ఉద్దేశ్యం ప్రజల్లోకి తీసుకెళ్ళాలని కలక్టర్ ప్రశాంతి తెలిపారు. ఇప్పటికే ప్రణాళిక విభాగం ఆధ్వర్యంలో మాస్టర్ ట్రైనర్ శిక్షణా పూర్తి చేశామన్నారు. విజన్ 2047 లక్ష్యాలను సాధించేందుకు ప్రభుత్వం నిర్దేశించిన 10 ప్రాధాన్యత అంశాలను గుర్తించి తగిన విధంగా కార్యాచరణ ప్రణాళిక అమలు చెయ్యాలని ఆదేశించారు. జిల్లా నోడల్ అధికారిగా జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి, సాంకేతిక పరమైన అంశాలపై డివిజనల్ డెవలప్మెంట్ అధికారి వ్యవహరిస్తారని తెలిపారు. మార్చి 18 కి సర్వే పూర్తి చేసి, 21 నాటికి గ్రామ సభలో జాబిత ప్రదర్శించాలన్నారు. మార్చి 2%% నాటికి తుది జాబితాను నిర్ధరించాలని పేర్కొన్నారు. మార్చి 30 న రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్న దృష్ట్యా ఖచ్చితత్వం కలిగినా పనితీరును ప్రణాళిక ప్రకారం పూర్తి చెయ్యాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపివో ఎల్. అప్పల కొండ ,డిఎల్డివొ పి. వీణా దేవి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అధిక ప్రాధాన్యత

లక్ష్యంతో ఉన్నత స్థాయికు ఎదిగి, ప్రజలకు సేవలందించాలని కోరి, విద్యార్థుల్లో స్ఫూర్తి నింపారు. స్వీయ రక్షణ మెళకువలు, మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండేందుకు పలు సూచనలు చేసినారు. పోలీస్ శాఖ మహిళల రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఎల్లవేళలా పోలీస్ సిబ్బంది సహాయ,సహకారాలు ఉంటాయని తెలియజేశారు. మహిళలు/చిన్నారులకు అత్యవసర సమయంలో సహాయం కొరకు హెల్ప్‌లైన్ నెంబర్లు. మహిళా రక్షక్ వాట్సప్ నెంబర్: 9493206006. చైల్డ్ హెల్ప్ లైన్:1098. ఉమెన్ హెల్ప్ లైన్:181. పోలీస్ హెల్ప్ లైన్: 112. సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్:1930.నెంబర్లకు కాల్ చేసి పోలీసుల సహాయం పొందాలని తెలియజేశారు.



## కొనగళ్ళను పరామర్శించిన వేగుళ్ళ పట్టాభి, మాధవీ బాబు

**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** సతీ వియోగంతో బాధపడుతున్న మండపేట నియోజకవర్గం వైసీపీ సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు కొనగళ్ళ భాస్కరరావు ను పరామర్శించిన డా. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా రైసుమిల్లర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు వేగుళ్ల పట్టాభిరామయ్యచౌదరి, ప్రముఖ పారిశ్రామికవేత్త మాధవీ ఆయిల్స్ అధినేత వేగుళ్ల మాధవీ బాబులు పమర్శించారు. కొనగళ్ళ సూర్యప్రభ (70) రెండు నేత్రాలను దానం చేసిన భర్త భాస్కరరావు, కుమారుడు రాజేష్, కుమార్తె చంద్రిక లను పట్టాభి అభినందించారు. ఆమె దానం చేసిన రెండు కళ్ళతో ఇద్దరు జీవితాలకు వెలుగులు నింపిన మీ కుటుంబానికి దేవుడు ఎల్లప్పుడూ మంచి చేకూరుస్తారన్నారు. భాస్కరరావు కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపం తెలియజేసారు. ఈ పరామర్శలో జంగమ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మీగడ శ్రీనివాసు, యరమాటి వెంకన్నబాబు, అయినవిల్లి రాజేష్, తదితరులు సంతాపం తెలిపారు.



## తొలిసారిగా పదో తరగతి
## హాల్ టిక్కెట్లు వాట్సాప్ ద్వారా డౌన్లోడ్

**అమలాపురం రూరల్/కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** ఈ నెల 17వ తేదీ నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభంకానున్నాయి. పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు తొలిసారిగా వాట్సాప్ ద్వారా హాల్ టిక్కెట్లు డౌన్లోడ్ చేసుకునే సదుపాయాన్ని రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ కల్పించింది. గతేడాది వరకు విద్యార్థుల హాల్‌టిక్కెట్లు తపాలాశాఖ ద్వారా ఆయా పాఠశాలలకు బట్వాడా చేసేవారు. ఇప్పుడా పరిస్థితి లేకుండా సెల్‌ఫోన్‌లోనే హాల్ టిక్కెట్ డౌన్లోడ్ చేసుకునే సదుపాయం ఇప్పటికే ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చినట్టు డాక్టర్ బీఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా డీఈవో డాక్టర్ షేక్ సలీంబాషా, కాకినాడ జిల్లా డీఈవో పి.రమేష్ తెలిపారు.






శుక్రవారం 7/ మార్చి/2025
www.viswamvoice.com
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎడిషన్
విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY


## మంగాదేవికి మెరుగైన చికిత్స అందించేందుకు కుటుంబానికి
## రు10,000 కామన్ మేన్ సేవాదళ్ ఆర్థిక సాయం



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** కొత్తపేట మండలం, వానపల్లి గాంధీనగర్ గ్రామానికి చెందిన తాడి మంగాదేవి అనే మహిళ కొద్దిరోజుల క్రితం వంట చేస్తుండగా ఆకస్మాత్తుగా పిట్స్ రావడంతో ప్రక్కనే ఉన్న కట్టెల పొయ్యి మీద పడింది.ఈ ఘటనలో ఆమె శరీరం సుమారు 70% వరకు కాలిపోయి తీవ్రంగా గాయపడింది.ఆమె కుటుంబం ఆర్థికంగా నిరుపేద కావడంతో వైద్య ఖర్చులు భరించడానికి తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారనే విషయాన్ని ఆ గ్రామంలోని యువకులు కామన్ మేన్ సేవాదళ్ దృష్టికి తీసుకువచ్చారు.దీనిపై స్పందించిన సేవాదళ్ సభ్యులు,మంగాదేవికి మెరుగైన చికిత్స అందించేందుకు ఆమె కుటుంబానికి రు 10,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బొక్కా ప్రసాద్, వక్కపట్ల చంద్రశేఖర్, గునపాటి రమేష్, ముషిణి వెంకట రమణ,కముజు శ్రీనివాస్, దాకారపు నాగేంద్ర, ఇసినేపల్లి దుర్గా ప్రసాద్, అంబటి సాగర్, బొక్కా పల్లంశెట్టి, కముజు వరప్రసాద్, గౌతమ్, సత్తిపండు, మల్లిపూడి బాబీ, కొనాల కార్తీక్, కొల్లాటి కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినులకు సమాజంలో తీసుకోవలసిన జాగ్రత్తలు
# మెలకువల మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ

**- కొత్తపేట ఎస్ ఐ జి.సురేందర్**

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** విద్యార్థి దశ నుండి ఆత్మరక్షణ పెంపొందించుకోవాలని కొత్తపేట ఎస్సై జి సురేందర్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని ఎస్సై జి.సురేందర్ పిలుపుమేరకు మహిళలకు ఆత్మరక్షణకై అవగాహన కార్యక్రమం స్థానిక భాష్యం స్కూల్ నందు జరిగినది. ఈ కార్యక్రమంలో కొత్తపేట ఎస్సై జి.సురేందర్ పాల్గొన్నారు. ఈ



సందర్భంగా ఎస్సై సురేందర్ మాట్లాడుతూ విద్యార్థి, విద్యార్థునులు చిన్నతనం నుండి విద్యతో పాటు ఆత్మరక్షణ పెంపొందించుకోవాలని అన్నారు. ముఖ్యంగా మహిళలు మార్షల్ ఆర్ట్స్ వంటి వాటిలో శిక్షణ తీసుకొని ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలని ఎస్సై సురేందర్ సూచించారు. విద్యార్థునులకు సమాజంలో తీసుకోవలసిన జాగ్రత్తలను మెలకువలను తెలియజేశారు. ఈ సందర్భంగా భాష్యం స్కూల్‌లో మార్షల్ హార్స్‌లో శిక్షణ పొందుతున్న విద్యార్థునులు వారి ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో



భాష్యం స్కూల్ ప్రిన్సిపాల్ యం.లోకేశ్వరరావు, చాంప్స్ ప్రిన్సిపాల్ ఎన్.రామ జ్యోతి కోచ్ జి. సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.



## సన్న బియ్యం రైతులకు
## ప్రోత్సాహకం ఇవ్వాలి

**- అంచనాల కమిటీ చైర్మన్ వేగుళ్ల**



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** సన్న ధాన్యం పండిచే రైతులకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందివ్వాలని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు.గురువారం అసెంబ్లి సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన అనంతరం దేశం లో మరెక్కడా లేని విధంగా రాష్ట్రంలో 24 గంటల్లో రైతు ఖాతాకు డబ్బులు జమ అవుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ను అభినందించారు. బియ్యం రి సైకిలింగ్ సమస్య నుండి గట్టెక్కలంటే సన్న ధాన్యం పండించాలన్నారు. రైస్ మిల్లర్ గా తనకున్న అనుభవం తో చెబుతున్నానని పేర్కొన్నారు. సన్నధాన్యం పండించే రైతులకు బోనస్ ఇచ్చే ఏర్పాటు చెయ్యాలని ప్రభుత్వాన్ని కోరారు. దీనికి స్పందించిన డిప్యూటీ స్పీకర్ రఘు రామ కృష్ణ రాజు మాట్లాడుతూ మంచి నిర్ణయం వెల్లడించారని ఎమ్మెల్యే ను అభినందించారు. ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ కూడా చిరు ధాన్యాలు, విత్తన పంటలను ప్రోత్సహించాలని చెబుతున్నారని పేర్కొన్నారు.

## మహిళల సృజనాత్మకతకు నన్నయ వేదిక



**రాజానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** మహిళల సృజనాత్మకతకు ఆదికవి నన్నయ యూనివర్సిటీ వేదికగా నిలుస్తుందని విసి ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ అన్నారు. యూనివర్సిటీ ఉమెన్స్ సెల్ నిర్వహిస్తున్న నారీ ఫెస్ట్ వేడుకలు రెండవ రోజు జరిగాయి. యూనివర్సిటీ అను బంధ కళాశాలల మహిళా సిబ్బందికి వివిధ పోటీలు నిర్వహించారు. సృజనాత్మక చేతి పను లు, చిరుధాన్యాలతో ఆహార పదార్థాలు తయారీ, పూల అలంకరణ, ప్రభుత్వ పాఠశాల విద్యార్థు లకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను విసి ప్రసన్నశ్రీ సందర్శించి విద్యార్థుల కు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ పాఠశా లల్లో చదివే విద్యార్థులకు అమితమైన నైపుణ్యాలు ఉన్నాయని, వాటిని వెలికితీయడానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని చెప్పారు. ప్రతీ విద్యార్థి ఏదో సాంస్కృతిక, కళలపై ఆసక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. అనంత రం యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్‌లో మహిళ ఆత్మ రక్షణ కొరకు మార్షల్ ఆర్ట్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు ప్రమాదాల నుంచి ఎలా తప్పించుకోవాలని అంశంపై ప్రాక్టికల్‌గా అవగాహన కల్పించారు. మధ్యాహ్నం సృజనాత్మక చేతిపనులు, పూల అలంకరణ పోటీలు నిర్వహించారు. చిరుధాన్యాలతో ఆహార పదార్థాలు తయారీ పోటీలకు విశేష స్పందన వచ్చింది. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, ఉమెన్స్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.ఉమామహేశ్వరిదేవి, చీఫ్ పెట్రన్ డాక్టర్ ఎన్.సజనారాజ్, ట్రెజరర్ డాక్టర్ బి.విజయ కుమారి, డాక్టర్ కె.రమణేశ్వరి, డాక్టర్ కె.సుబ్బా రావు పాల్గొన్నారు. నారీ ఫెస్ట్ వేడుకలు నన్నయ యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహిస్తామని విసి తెలిపారు. విశ్వవిద్యాలయం నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు నారీ ఫెస్ట్ కార్యక్రమంలో యూనివర్సిటీ జ్ఞాపకాలను, సర్టిఫికెట్లను అందజేస్తారని అన్నారు.

## భావనారాయణస్వామి సన్నిధిలో పూజలు

**సర్పవరం జంక్షన్, విశ్వం వాయిస్ న్యూస్:** పురాతన పుణ్యక్షేత్రమైన కాకినాడ జిల్లా సర్పవరంలో శ్రీరాజ్యలక్ష్మి సమేత భావనారాయణ స్వామిని సినీ నటి మీనాక్షి చౌదరి దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. స్వామివారి చరిత్ర, ఆలయ విశిష్టతపై పండితులు వివరించారు. స్వామివారి దర్శనం అనంతరం భావనారాయణస్వామి చిత్రపటం, ప్రసాదాన్ని అందించారు. భావ నారాయణస్వామి విశిష్టతను తెలుసుకుని స్వామి వారిని దర్శించుకునేందుకు విచ్చేసినట్టు మీనాక్షి తెలిపారు.

అలాగే కాకినాడలో బాలల సంరక్షణా కేంద్రంలో మీనాక్షి చౌదరి జన్మదిన వేడుకలు నిర్వహించుకున్నారు. కేక్ క ట్ చేసి పిల్లలకు స్నాక్స్, స్వీట్స్ పంచి పెట్టారు.

## శాంతి భద్రతల పరిరక్షణే
# ప్రధాన విధి



**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్:** శాంతి భద్రతల పరిరక్షణ, సమాజ సేవే పోలీసుల ప్రధాన విధి అని ఎస్పి బిందుమాధవ్ అన్నారు. బుధవారం జిల్లా సాయుధ దళాల వార్షిక మొబలైజేషన్ కార్యక్రమం ముగింపు పరేడ్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ జిల్లా సాయుధ దళాల వార్షిక మొబలైజేషన్ కార్యక్రమం ఫిబ్రవరి 15న ప్రారంభమై పరేడ్‌తో ముగిసిందన్నారు. శాంతి భద్రతల రక్షణ లోను, అసాంఘిక శక్తుల కార్యకలాపాలను అణిచి వేయడములో ఆర్మడ్ రిజర్వు పోలీసుల కృషి, సహకారం ఎంతో ఉందని తెలిపారు. జిల్లా సాయుధ దళాలు ముగింపు పరేడ్‌లో మంచి ప్రతిభ ప్రదర్శించారని సిబ్బందిని అభినందించారు. గత 2 వారాలుగా జరిగిన వార్షిక మొబలైజేషన్ కార్యక్రమంలో సిబ్బంది శారీరిక దృఢత్వం, ఆయుధాలతో డ్రిల్లు, ఫైరింగ్ లోను, మాబ్ ఆపరేషన్‌లోను మంచి శిక్షణ పొందారని, శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని, అందరూ మంచి ఆరోగ్యంతో ఉండటానికి ప్రతి రోజు వ్యాయామం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎంజెవి.భాస్కర రావు, ఎఆర్.శ్రీనివాసరావు, ట్రైనీ ఎఎస్‌పి సుస్మిత, ట్రైనీ డిఎస్‌పి జీవన, పరేడ్ కమాండర్ ఆర్ఐ ఎఆర్ నరసింహమూర్తి, ఆర్ఐ (మోటారు ట్రాన్స్‌పోర్ట్) వెంకటరావు, సాయుధ దళ సబ్ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# మళ్లీ రెండో విడత వచ్చేస్తోంది



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** సాధారణంగా అభివృద్ధి పనులకు నిధుల కొరత వేధిస్తుంది. కొన్ని సందర్భాల్లో పనులు ముగించినా బిల్లులు పెండింగ్‌లో ఉండే పరి స్థితులు ఉంటాయి. కానీ ఎంపీ ల్యాడ్స్ నిధు లు వాటికి పూర్తిగా భిన్నంగా ఉన్నాయి. చేతిలో డబ్బులు ఉన్నా చేతల్లో జాప్యం వల్ల అభి వృద్ధి పనులకు ఖర్చు కావాల్సిన ఎంపీ ల్యాడ్స్ నిధులు ఉపయోగపడడానికి నెలల తరబడి ఎదురుచూపులు చూస్తున్నాయి. ఎమ్మెల్యేల నుంచి ప్రతిపాదనలు ఎంపీ కార్యాలయానికి ఎప్పుడో అందినా ఎంతో తర్జనభర్జన అనంతరం మొదటి అడుగు ఇప్పుడు పడింది. మళ్లీ ఏప్రిల్ నెల వస్తే రెండో విడత నిధులు కూడా జమ అవుతా యి. అభివృద్ధి పను ల్లో వేన్నీళ్లకు చన్నీళ్ల మాదిరిగా ఉపయోగపడాల్సి నిధులు నిద్రావస్థలో ఉన్నాయి. పోనీ ఎక్కడా అభివృద్ధి పను లు అవసరం లేదా? అనుకుంటే.. రోడ్లు, డ్రైన్లు వంటి కనీసం అవసరాలు కూడా లేని ఊర్లు చాలానే ఉన్నాయి. ఎంపీ ల్యాడ్స్ నిధు ల విడుదల జాప్యంపై ప్రత్యేక కథనం.. ప్రతి పార్లమెంట్ సభ్యుడు/సభ్యురాలికి తన నియోజకవర్గ పరిధిలోని అభివృద్ధి పను లు చేసుకోడానికి కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏడాదీ రూ.5 కోట్ల నిధులు ఇస్తుంది. వీటిని మెంబర్ ఆఫ్ పార్లమెంట్ లోకల్ ఏరియా డవలప్‌మెంట్ స్కీం(ఎంపీఎల్ఏడీఎస్) అంటారు. వీటితో ప్రజలకు ఉపయుక్తంగా ఉండే పనులు మాత్రమే చేయాల్సి ఉంటుంది. వ్యక్తిగత అవసరాలకు తావుండదు. ఏవైనా వేరే నిధులకు మ్యాచింగ్ గ్రాంటుగా కూడా వీటిని వాడుకోవచ్చు. అంటే ఉదాహరణకు ఓ కమ్యూనిటీ హాలు నిర్మాణానికి రూ.50 లక్షలు అంచనా వేస్తే.. ఆ పనికి నిధులు రూ.40 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం నుంచి విడుదల అయితే.. ఎంపీ ల్యాడ్స్ నుంచి మిగతా రూ.10 లక్షలు ఇవ్వవచ్చు. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని సీసీ రోడ్లు, డ్రైన్లు, కమ్యూనిటీ హాల్స్.. ఇలా ప్రజావసరార్థం ఆ నిధులను వినియోగించాలి. గతంలో కలెక్టర్ అకౌంట్‌కి ఈ నిధులను జమ చేయడం జరిగేది. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం రూపొందిం చిన 'ఈ-సాక్షి' పోర్టల్ ద్వారా నిధులు ఇస్తు న్నారు. ఎంపీగా ప్రమాణ స్వీకారం చేసిన కొద్ది రోజుల్లోనే రూ.5కోట్లు ఆ పోర్టల్‌లో జమ అవుతాయి. ఆయా ఎమ్మెల్యేలు, సంస్థల నుం చి వచ్చే అభ్యర్థలను పరిశీలించి ఎంపీ కేంద్ర ప్రభుత్వ లాగిన్‌లో తన అంగీకారాన్ని తెలు పుతారు. అక్కడి నుంచి కలెక్టర్‌కి ఆ పనుల జాబితా వస్తుంది. వాటి అవసరతపై మళ్లీ పరిశీలన చేసిన తర్వాత సంబంధిత ప్రభు త్వశాఖలు అంచనాలు తయారు చేసి టెండర్లు పిలుస్తాయి. 1993-94 బడ్జెట్‌లో రూ.5 లక్షల చొప్పున మొదలైన ఈ కేటాయిం పులు 94-95లో రూ.కోటి, 98-99లో రూ.2 కోట్లు, 2011-12 నుంచి రూ.5కోట్లు ఇస్తు న్నారు. ప్రతి ఏడాదికి రూ.5కోట్లు చొప్పున ప్రతీ ఎంపీకి కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తుంది. ఇవి ఒకవేళ ఆ ఏడాదిలో ఉప యోగించకపోతే మరుసటి ఏడాదికి జమ అవుతాయి. ఇలా ఖర్చు చేయకుండా ఉన్న నిధులు తర్వాత వచ్చే ఎంపీలు వినియో గించిన సందర్భాలు కూడా ఉన్నాయి. అం టే.. ఇప్పుడు అధికారంలో ఉన్న ఎంపీలు ఖర్చు చేయకపోతే తర్వాత అధికారంలోకి వచ్చే ప్రభుత్వం, అప్పటి ఎంపీకి ఆ ఘనత దక్కినట్టు అవుతుంది. రాజమండ్రి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పురందేశ్వరి విజయం సాధించిన కొద్ది రోజులకే ఈ నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన ఎంపీ ల్యాడ్స్ వచ్చేశాయి. అంటే ఎంపీ ల్యాడ్స్ రూ.5కోట్లు వచ్చి సు మారు 6 నెలలు గడిచింది. కానీ ఇప్పటికీ పైసా ఖర్చు చేయలేదు. రాజమహేంద్ర వరం పార్లమెంట్ నియోజకవర్గంలో 7 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి.



## త్వరలోనే కమిటీల ఏర్పాటు

ప్రత్తిపాడు, విశ్వం వాయిస్ న్యూస్: పార్టీ నిర్మాణానికి త్వరలోనే కమిటీలు ఏర్పాటు చేస్తామని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామి అన్నారు. బుధవారం ప్రత్తి పాడులో నియోజకవర్గ ఇన్ఛార్జ్ వరు పుల తమ్మయ్యబాబు అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 14న పిఠాపురం నియోజకవర్గంలో జరుగుతున్న పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తమ్మయ్యబాబు మాట్లాడుతూ నియోజకవర్గం నుంచి పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లేందుకు సన్నద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన కార్యదర్శి అమ్మిశెట్టి వాసు, గెద్దం మహాలక్ష్మిప్రసాద్, కత్తిపూడి బాబి పాల్గొన్నారు.



## ఎంపిపి పాఠశాలకు స్పీకర్, మైక్ సిస్టమ్ బహూకరణ

ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్: చింతలూరు మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలకు సామర్లకోటకి చెందిన సాఫ్ట్ వేర్ ఇంజినీర్ గిదుతూరి మల్లేశ్వరరావు కుమారుడు శ్రీరామ్ భరద్వాజ్ పుట్టినరోజు సందర్భంగా సుమారు రూ.పది వేలు విలువ చేసే ప్రముఖ బోట్ కంపెనీ స్పీకర్ను, మైక్ సిస్టమ్ తో సహా గురువారం బహూకరించారు. పాఠశాల అభివద్ధిలో తన వంతు భాగస్వామ్యం కావడానికి ఈ స్పీకర్ను బహూరిస్తున్నట్టు దాత తెలిపారు. ఆలమూరు ఎంఇఒ బి.అప్పాజీ చేతుల మీదుగా స్పీకర్ను పాఠశాల హెచ్ఎం వుడతా వెంకటేశ్వరరావు కి అందించారు. ఎంఇఒ మాట్లాడుతూ కుమా రుని పుట్టినరోజున కుటుంబ సభ్యులతో కాకుండా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సాయం చేయాలన్న ఆలోచనతో స్పీకర్ను బహూకరించిన దాతని అభినందించారు. ఈ కార్యక్రమంలో సిఆర్ఎంటి అపర్ణ పాల్గొన్నారు.





# పన్నుల వసూలే లక్ష్యంగా
# కాకినాడ నగరపాలక సంస్థ అధికారుల అడుగులు






కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ : పన్నుల వసూలే లక్ష్యంగా నగరపాలక సంస్థ రెవెన్యూ అధికారులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి పాత బకాయిల మొత్తాన్ని రాబట్టాలని నిర్ణయించారు. ఎట్టి పరిస్థితుల్లో నైనా ఈ నెలాఖరు నాటికి పన్ను బకాయిలు వసూలు చేసి తీరాల్సిందేనని కమిషనర్ భావన ఆదేశించడంతో అదనపు కమిషనర్ కేటీ సుధాకర్, డిప్యూటీ కమిషనర్ కె.మనోహర్, రెవెన్యూ ఉన్నతాధికారులు పన్నుల వసూలుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. కుళాయిలు కట్ చేయడం, ఖాళీ స్థలాల వద్ద జప్తు చేస్తామంటూ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం, మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లో అద్దెలు చెల్లించని షాపును సీజ్ చేయడం వంటి చర్యలు చేపడుతున్నారు. ఆస్తి పన్నుకు సంబంధించి పాత బకాయిలు రూ.ఐదు కోట్లు, ప్రస్తుత సంవత్సరానికి సంబంధించి రూ.8.8 కోట్లు, మొత్తం రూ.13.8 కోట్ల బకాయిలు వసూలు కావలి. అలాగే ఖాళీ స్థలాలపై పన్నులు రూ.2.5 కోట్లు, మంచినీటి కుళాయి పన్నులకు సంబంధించి మొత్తం 7.5 కోట్లు రావలసి ఉందని డిప్యూటీ కమిషనర్ మనోహర్ తెలిపారు. మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్సులలో దుకాణాలను అద్దెకు తీసుకున్న వారి నుంచి రూ.90 లక్షల మేర బకాయిలు రావాలని వెల్లడించారు. ఈ మార్చి నెలాఖరునాటికి అనుకున్న లక్ష్యం పూర్తి చేసేలా ప్రతి వార్డులో నోడల్ ఆఫీసర్, అడ్మిన్, సెక్రటరీలను అప్రమత్తం చేస్తున్నట్టు డిప్యూటీ కమిషనర్ కె.మనోహర్ తెలిపారు. వారు తమ పరిధిలోని డివిజన్లలో బకాయిదారుల ఇళ్లకు వెళ్లడం.. వారికి నోటీసులు ఇవ్వడం.. వాటికి వారు స్పందించకపోతే.. ఆ ఇంటికి సంబంధించిన మంచినీటి సరఫరా కుళాయిని కట్ చేయడం, అలాగే ఖాళీ స్థలాలు (వేకెంట్ ల్యాండ్) పన్నులు చెల్లించని వారి స్థలాల వద్ద "ఖాళీ స్థలం పన్ను చెలించకపోవడం వల్ల స్థలం జప్తు చేయబడును" అంటూ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అలాగే మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్సులలో అద్దె చెల్లించని వారి దుకాణాలను సీజ్ చేస్తున్నామని, న్యాయపరమైన నోటీసులు జారీ చేయిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు కాకినాడ నగరంలో సుమారు 200 వరకు కుళాయిల కనెక్షన్లు కట్ చేసినట్టు అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్ తెలిపారు. అలాగే వేకెంట్ ల్యాండ్ ట్యాక్స్ చెల్లించని సుమారు 15 ఖాళీ స్థలాల వద్ద జప్తు హెచ్చరిక బ్యానర్లు ఏర్పాటు చేసినట్టు ఆయన వెల్లడించారు. ఇంకా సుమారు 150 ఖాళీ స్థలాల వద్ద ఇలాంటి బ్యానర్లు ఏర్పాటు చేయనున్నట్టు పేర్కొన్నారు. ఇక మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్సుల్లో అద్దె చెల్లించని సుమారు 11 దుకాణాలను సీజ్ చేసినట్టు డిప్యూటీ కమిషనర్ మనోహర్ వెల్లడించారు. ప్రజలకు పన్ను చెల్లింపులపై అవగాహన కల్పిస్తున్నారు. పన్నులు చెల్లించడం వల్ల కలిగే ప్రయోజనాలు.. పన్ను చెల్లించకపోవడం వల్ల కలిగే నష్టాలను వివరిస్తున్నారు. బకాయిదారులకు ఐవీఆర్ఎస్, ఎస్ఎంఎస్ విధానంలోనూ ఎప్పటికప్పుడు సమాచారం చేరవేస్తున్నామని వెల్లడించారు అలాగే డిజిటల్ క్యాంపైనింగ్ కూడా నిర్వహిస్తున్నామన్నారు.

## 16 మద్యం షాపులు లాటరీ ద్వారా కేటాయింపు




కాకినాడ కలెక్టరేట్, విశ్వం వాయిస్ న్యూస్ : కాకినాడ జిల్లా కలెక్టరేట్ కాంపౌండ్ నందు గల వివేకానంద హాల్ నందు, ప్రభుత్వం వారు గీతకులాలకు సంబంధించి కాకినాడ జిల్లాకు కేటాయించిన (16) మద్యం షాపులకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యము లో లాటరీ (డ్రాల్ అఫ్ లోట్స్) నిర్వహించడమైనది. మొత్తం (16) షాపులకుగాను (231) మంది అభ్యర్థులు దరఖాస్తు చేసున్నారు . జిల్లా ప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్ అధికారి, కాకినాడ జనవరి 27వ తేదిన విడుదల చేసిన జిల్లా గెజిట్ నెంబరు. 07/2025 ప్రకారం ఏ జిల్లాకు చెందిన 'స్థానిక' అభ్యర్థులు ఆ జిల్లాకు మాత్రమే దరఖాస్తు చేసుకొనవలెను మరియు కాకినాడ జిల్లాకు చెందిన 'నేటివ్ ' అభ్యర్థులు మాత్రమే కాకినాడ జిల్లాలో షాపులకు దరఖాస్తు చేసుకొనవలెను. కానీ దరఖాస్తుదారులులో ఇద్దరు (2) దరఖాస్తుదారులు అనగా 1) ఇల్లా అప్పల రాజు, తండ్రి: పెద అప్పల కొండ, జిల్లా: అనకాపల్లి జిల్లా 2) ఇల్లా శ్రీనివాసరావు, తండ్రి: పెద అప్పల కొండ, జిల్లా: అనకాపల్లి జిల్లా అనువారు కాకినాడ జిల్లాకు 'స్థానిక' అభ్యర్థులు కానందున వారిద్దరినీ అనర్హులుగా ప్రకటించి మిగిలిన (229) మంది అభ్యర్థులకు లాటరీ నిర్వహించి వారి నుండి (16) షాపులకు (16) మంది అభ్యర్థులను ఎంపిక చేయడమైనది.

## ప్రభుత్వ నిర్బంధాన్ని ఛేదించిన ఆశాలు

- విజయవాడ వెళ్తున్న ఆశ కార్యకర్తల అరెస్టు, విడుదల
- వేతనాలు పెంచేంత వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తాం
- గౌరవ అధ్యక్షురాలు జి.బేబిరాణి




కాకినాడ కలక్టరేట్, విశ్వం వాయిస్ న్యూస్ : ఆశా కార్యకర్తలకు కనీస వేతనాలు చెల్లించాలని, పని భారం తగ్గించాలని కోరుతూ ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం ఆధ్వర్యంలో చేపట్టిన చలో విజయవాడ ఉద్రిక్తతలకు దారితీసింది. రైళ్ల నుండి, బస్సుల నుండి టికెట్లు కొనుగోలు చేసి వెళ్తున్న ఆశా కార్యకర్తలను పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకుని నిర్బంధించారు. ఈ నిర్బంధానికి వ్యతిరేకంగా కాకినాడ కలెక్టరేట్ వద్ద ఆశా కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు జి.బేబీరాణి, సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషబాబ్జి మాట్లాడుతూ, ఆశా కార్యకర్తలకు గత ఆరు ఏళ్ల నుండి వేతనాలు పెంచలేదని ఇదే సందర్భంలో నిత్యవసర సరుకుల ధరలు కొన్ని వందల శాతం పెరిగితున్నాయని, చాలీచాలని వేతనాలతో కుటుంబాలతో ఎలా బ్రతకాలని ప్రశ్నించారు. తక్షణం ధరలకు అనుగుణంగా ఆశా కార్యకర్తలకు కనీస వేతనాలు 26,000 చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆశా కార్యకర్తల శాంతియుత ఆందోళనలను విచ్ఛిన్నం చేయడానికే చర్చలు జరుపుతున్నట్లు నటిస్తుందని విమర్శించారు. ప్రభుత్వం అంగీకరించిన మినిట్స్ మేరకు గ్రాడ్యుటీ, మేటర్నిటీ లీవ్, ఉద్యోగ విరమణ కాల పరిమితి జీవోలను తక్షణం విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు పాప, మణి, సత్యవతి, ధనలక్ష్మి, కృపారాణి, పాపయమ్మ తదితరులు పాల్గొన్నారు

## రేషన్ బియ్యం అక్రమ రవాణా దోషులను కఠినంగా శిక్షించాలి

### - శాసనసభలో ఎమ్మెల్యే వనమాడి కొండబాబు



కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ : గత వైసిపి ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో పేదవాడికి అంద వలిసిన రేషన్ బియ్యాన్ని కాకినాడను కేంద్రంగా చేసుకొని ఇతర దేశాలకు అక్రమంగా తరలించిన దోషులను కఠినంగా శిక్షించాలని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు గురువారం శాసనసభలో ప్రశ్నోత్తర సమయంలో ప్రశ్నించారు. ఈ సందర్భంగా వనమాడి కొండబాబు మాట్లాడుతూ పేదవాడికి అందవలసిన రేషన్ బియ్యాన్ని గత వైసిపి ఐదేళ్ల పాలనలో జగన్ రెడ్డి కాకినాడ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి కలిసి లక్షల టన్నుల బియ్యాన్ని కాకినాడ కేంద్రంగా చేసుకొని ఇతర దేశాలకు తరలించి వేల కోట్ల రూపాయలను ప్రభుత్వ ప్రజాధనాన్ని దోచుకున్నారని, సివిల్ సప్లై చైర్మన్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా తన కుటుంబ సభ్యులనే పెట్టుకుని మానస క్వాలిటీ ఎంటర్ప్రైజెస్ ద్వారా రేషన్ బియ్యంను ఇతర దేశాలకు తరలించారని, ప్రతిపక్ష పార్టీగా ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన గత పాలకులు స్పందించలేదని, తూతు మంత్రముగా కింద స్థాయిలో కొంతమంది వ్యక్తులపై కేసులు నమోదు చేసి జగన్‌రెడ్డికి ద్వారంపూడి దోపిడీకి గత పాలకులు అధికారులు సహకరించారని, కాబట్టి గత వైసిపి ఐదేళ్ల పాలనలో కాకినాడ కేంద్రంగా చేసుకొని ఇతర దేశాలకు తరలించిన రేషన్ బియ్యం అక్రమ రవాణా కుంభకోణంపై దర్యాప్తు చేపట్టి వారిపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. పౌరు సరఫరాల శాఖ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రేషన్ బియ్యం అక్రమ రవాణాన్ని పూర్తిగా అరికట్టడం జరిగిందని, గత పాలకులు చేసిన రేషన్ బియ్యం అక్రమ రవాణాపై లోతుగా దర్యాప్తు చేపట్టి దోషులను త్వరలోనే శిక్షించడం జరుగుతుందని పేర్కొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలపై 11న చలో విజయవాడ

### - ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ పిలుపు



కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ : ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అనుబంధ సంఘం కాకినాడ కమిటీ సమావేశం బొబ్బిలి శ్రీనివాస్ అధ్యక్షతన గురువారం సాయంత్రం కాకినాడలో స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం వద్ద జరిగింది. ఈ సమావేశానికి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మార్చి 11వ తేదీన మున్సిపల్ పారిశుద్ధ్య కార్మిక, ఉద్యోగులు పర్మినెంట్ ఆప్కాస్, స్పెషల్ శానిటేషన్,టాయిలెట్ వర్కర్స్, ఇంజనీరింగ్ సిబ్బంది, స్కూల్స్ స్వీపర్స్ తదితరులు మార్చి 11వ తేదీన చలో విజయవాడకు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. పర్మినెంట్ ఉద్యోగులకు సరెండర్ లీవ్స్, ఎన్కైస్మెంట్ డి ఎ లు సత్వరమే విడుదల చేయాలని, మృతి చెందిన, రిటైర్మెంట్ అయినా వారి కుటుంబీకులకే పనులు కల్పించాలని, ప్రభుత్వ ఉద్యోగ వలె ఆప్కాస్ కార్మికులకు 62 సంవత్సరాలకు వయసు వయోపరిమితి పెంచాలని, ఆప్కాస్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఇంజనీరింగ్ సిబ్బందికి గత సమ్మెలో వేతన ఒప్పందాలు అమలు చేయాలని, స్కూల్స్ స్వీపర్ని తక్షణమే పర్మినెంట్ చేసి వారికి జీతాలు పెంపుదల చేయాలని, సమాన పనికి సమాన వేతనం కనీస వేతనాలు 35 రూ పాయలు అమలు చేయాలని, ఆరు నెలలకు ఒకసారి హెల్త్ క్యాంపులు నిర్వహించాలని తదితర డిమాండ్ల సాధనకై విజయవాడలో మహా ధర్నా జరగనున్నదని ఈ ధర్నా జయ ప్రధానికై కార్మికులు తరలి రావాలని ఆయన అన్నారు. ఆప్కాస్ ను రద్దు చేస్తే మున్సిపల్ కార్మికుల జీతభత్యాల చెల్లింపు, పనులు అప్పగింత మున్సిపల్ శాఖకి బాధ్యతలు అప్పగించాలని దీనికి మున్సిపల్ శాఖ మంత్రి బాధ్యత వహించాలని ఆయన అన్నారు. మున్సిపల్ శాఖకు బాధ్యతలు అప్పగించకుండా బడా ప్రైవేట్ వ్యక్తులకు వారి ప్రైవేట్ ఏజెన్సీలకు కట్టబెట్టాలని చూస్తే ఏఐటీయూసీ అనుబంధ సంఘం మున్సిపల్ కార్మికులు ఆధ్వర్యంలో ఉవ్వెత్తను ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని ప్రసాద్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి తుపాకుల లక్ష్మీనారాయణ, బంగారు రాజేష్, మంగళగిరి ఎల్లారావు, సింగంపల్లి రమణ, కౌలు శ్రీను, నక్క లక్ష్మణ్, కటారి సత్యనారాయణ, దుర్గ,బండి అప్పన్న, సింగంపల్లి శ్రీనివాస్, ముత్యాల సత్యనారాయణ, నిమ్మకాయలు విక్కీ తదితరులు పాల్గొన్నారు.

## శంఖవరంలో పీ4 సర్వే వ్యక్తిగత వివరాలు సేకరణపై శిక్షణ




శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంలో ప్రభుత్వ రంగంలో ఇప్పుడు సర్వేల జాతర జరుగుతోంది. ఈ సర్వేల ద్వారా ప్రభుత్వానికి ప్రజల నుంచి ఏం సమాచారం కావాలో ఆ సమాచారం వ్యక్తిగతం అయినా సరే, ప్రజాసామూహిక సామాజిక అంశాలకు సంబంధించినది అయినా, కాకపో యినా, ఈ సర్వేలో ప్రజల వ్యక్తిగత వివరాలను చెప్పడానికి ప్రజలు సమ్మతించినా సమ్మతించక పోయినా సర్వేల జాతర మాత్రం చాపకింద నీరులా జరిగి పోతోంది. అందులో ఒకానొకటి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పీ 4 (పబ్లిక్ - ప్రైవేట్ - పీపుల్ పార్టిసిపేషన్ - పీపీపీపీ) సర్వే. ఈ సర్వేపై కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండల ప్రజా పరిషత్తు కార్యాలయం సమావేశం మందిరంలో గురువారం మండల పరిధిలోని 14 సచివాలయాల పరిధిలోని అందరు సచివాలయాల సిబ్బందికి ఎంపీడీవో ఎస్.ఎస్.శర్మ శిక్షణను ఇచ్చారు. సంక్షేమ పథకాల ఎత్తివేతకో, కోత కోయడానికో ఈ పీపీపీపీ 4 సర్వేను చేస్తున్నారన్న అనుమా నాలు ప్రజల్లో వ్యక్తం అవుతున్న తరుణంలో పారిశ్రామిక వేత్తలు, ఎన్ఆర్ఐలు, దాతల సహకారంతో గుర్తించిన నిరుపేదల జీవన పరిస్థితులను మెరుగుపరచడమే ఈ సర్వే ప్రధాన ఉద్దేశ్యమని ఎంపీడీవో శర్మ వెల్లడించారు. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది తమ పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు సంబంధించిన సమగ్ర వివరాలు సేకరించాలని, గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో 20 శాతం నిరుపేద కుటుంబాలను గుర్తించి గ్రామ సభల ద్వారా నిర్ధారించాలని ఎంపీడీవో ఆదేశించారు. ఈ సర్వేలో కుటుంబ సభ్యుల పేరిట వ్యవసాయ భూమి ఎంత ఉంది? మున్సిపల్ ప్రాంతాల్లో ఎన్ని సొంత గృహాలు ఉన్నాయి? నాలుగు చక్రాల వాహనాలు ఏమైనా ఉన్నాయా? కుటుంబ సభ్యుల్లో ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి ఉన్నారా? ఇన్‌కం ట్యాక్స్ ఏమైనా చెల్లిస్తున్నారా? నెలకు విద్యుత్ వినియోగం ఎంతమంది అనే అంశాలపై సచివాలయ సిబ్బంది ఆరా తీసి నమోదు చేయాలని ప్రభుత్వం విడుదల చేసిన తాజా మార్గదర్శకాల ప్రకారం సకాలంలో ఈ సర్వేను పూర్తి చేయాలని సచివాలయాల సిబ్బందిని ఎంపీడీవో ఎస్.ఎస్.శర్మ ఆదేశించారు. దీంతో బాటుగా మిగతా సర్వేల ప్రగతిని కూడా ఎంపీడీవో శర్మ సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయం పరిపాలన అధికారి ఎన్.ఎం.కే.జి. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# అత్తకు ప్రేమతో రూ.కోటి !

**రాజోలు, విశ్వం వాయిస్ న్యూస్ :** కోనసీమ జిల్లా రాజోలుకు చెందిన రాజోలు చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘ కార్యదర్శి కాసు శ్రీనివాస్, భవానీ దంపతుల కుమారుడు సుఖేషకు రెండేళ్ల క్రితం పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లుకు చెందిన శ్రీరంగనాయకితో వివాహం జరిగింది. అత్త భవానీ 50వ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించాలని కోడలు నిర్ణయించుకుంది. పుట్టినరోజు వేడుకల్లో అత్తకు పట్టుచీర, పసుపుకుంకుమ, గాజులు, మంగళసూత్రంతో పాటు వంద గ్రాముల బంగారు బిస్కెట్, రూ.28లక్షల విలువ చేసే డైమండ్ నెక్లెస్, 50లక్షల 50రూపాయల 50పైసల నగదు కలిపి మొత్తం రూ.కోటి విలువ చేసే బహుమతులను అందించి.. గోదారోళ్లు ఏం చేసినా ప్రత్యేకమేనన్నట్లుగా కోడలు తన ప్రేమను చాటుకుంది.



# పడిపోయిన రొయ్యల ధరలు

**అమలాపురం/అంతర్వేది, విశ్వం వాయిస్ న్యూస్:** విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించిపెట్టే ఆక్వారంగం క్రమంగా కుదేలవుతోంది. పెరుగుతున్న పెట్టుబడి వ్యయానికి తగ్గట్టు ఉత్ప త్తి అయిన రొయ్యలకు సరైన లభించకపోవడంతో ఆక్వా రైతులు నష్టాలను చవిచూడాల్సి వస్తోంది. ఎగుమతిదారులు సిండికేట్‌గా తయారై ఆక్వా ఉత్పత్తులు ఎగుమతి అయ్యే సమయానికి ధరలను ఇష్టారాజ్యంగా తగ్గించేయడంతో ఆ రంగంపై ఆధారపడి జీవిస్తున్న వేలాది మంది రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. దీనికితోడు నాణ్యతలేని రొయ్య సీడు సరఫరా, విద్యుత్ చార్జీల భారం, ఆక్వా ఫీడ్ ధరల పెరుగుదలతోపాటు ఉత్పత్తి వ్యయాలు అనూహ్యంగా పెరిగిపోతుండడంతో ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల్లోని ఆక్వా సేద్యం చేస్తున్న రైతులు తీవ్రంగా ఆవేదన చెందు తున్నారు. దీనికితోడు రొయ్యల చెరువుల లీజు కూడా రికార్డు స్థాయికి చేరిపోయింది.



## యంగ్ మైండ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ వారిచే

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్:** మహిళలకు, విభిన్న ప్రతిభావంతులైన మహిళా ఉద్యోగినులకు , కాకినాడలో సిటీ ఆఫ్ టెర్రాస్ గార్డియన్స్ మరియు యంగ్‌మైండ్స్ రేపటి కోసం స్వచ్ఛంద సేవా సంస్థ వారిచే అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు, మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవంని పురస్క రించుకొని సిటీ ఆఫ్ టెర్రాస్ గార్డియన్స్ వారు ఫల, పుష్ప ప్రదర్శన నిర్వహించి, ఆరోగ్య సంరక్షణ పెంపొందించుకొనుటకు, ఆర్గానిక్ పద్ధతుల్లో ఇంటి పంటలు పండించి, క్యాన్సర్ కారకాలైన రసాయ నాలు వాడకుండా, సహజ ఎరువులు, విత్తనాలు ఉచితంగా పంపిణీ చేసి, మొక్కలు పెంపకం,సంరక్షణ గూర్చి అవగాహన కార్యక్రమంను నిర్వహిస్తారు. మహిళలకు, ముగ్గులు పోటీలు, వివిధ రకాల ఆర్గానిక్, పద్ధతుల్లో పండించిన వాటితో వంటలు పోటీలు నిర్వహిస్తామని, కాంక్రీట్ జంగిల్‌గా మారిన కాకినాడ సిటీని ఇంటిపై కప్పులపై టెర్రాస్‌లపై వివిధ రకాల ఆకు,కూరలు, కూరగాయలు, పువ్వులు మొక్కలు పెంచేలా చేసి పర్యావరణ పరిరక్షణ చేయడం తమ సంస్థ లక్ష్యమని కె.మునిప్రసాద్, తెలియజేశారు. విభిన్న ప్రతిభావంతులైన మహిళా ఉద్యోగులకు, ఆటలు పోటీలు, ముగ్గుల పోటీలు వివిధ రకాల క్విజ్ పోటీలు నిర్వహిస్తామని, మహిళలు బాలికలు, హక్కులు, సమానత్వం, మహిళా సాధికారత లక్ష్యంగా వేడుకలు జరుపుతామని యంగ్ మైండ్స్ ఫౌండర్ వాకాడ వెంకటరమణ (చిన్న మాస్టరు) తెలియ జేశారు. ఈ కార్యక్రమం కాకినాడలో గుడారిగుంట, అంబేద్కర్ విగ్రహం, లక్ష్మీ హాస్పిటల్ దగ్గర మార్చి 8న మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహిస్తామని విభిన్న ప్రతిభావంతులైన మహిళా ఉద్యోగినిలు అందరూ హాజరు



కావాలని, విజేతలైన మహిళలకు, మెమొంటోలు, సర్టిఫికెట్లు, సత్కారములు గౌరవ పుర స్కారములు ప్రముఖులచే అందచేయడం జరుగుతుందని తెలియజేశారు. మహిళలందరకు ఉచితముగా బ్లడ్ టెస్ట్ లు, ఆరోగ్య పరీక్షలు, డాక్టర్లచే చేయడం జరుగుతుంది. వివరములకు 9010 444220,9440497164, నెంబర్లకు సంప్రదించగలరు. ఈ కార్యక్రమంలో డివివి బాపిరాజు, నరాల కృష్ణ కుమార్, కే రాధ, ఏ. విజయలక్ష్మి, లీల, ఇందిరా, రమాదేవి, రామకృష్ణ కామేష, తదితరులు పాల్గొన్నారు.




# 5-స్టార్ సేఫ్టీ రేటింగ్‌ను పొందిన మారుతీ మోడల్

భారతదేశంలో తక్కువ ధరలో మధ్యతరగతి వినియోగదారులు కొనగలిగే కార్లను విడుదల చేయడంలో ప్రసిద్ధి చెందిన ప్రముఖ వాహన తయారీ కంపెనీ మారుతీ సుజుకీ ఇండియా కు చెందిన దిగ్గజ మోడల్ డిజైర్ ఇటీవల యాక్సిడెంట్‌కు గురయ్యింది. ఈ ప్రమాదంలో కారు ముందు భాగం కొంత దెబ్బతింది. ఇది ఎక్కడ జరిగింది, ఎలా జరిగింది, కారులో ఎంత మంది ఉన్నారనే విషయం గురించి ఎలాంటి వివరాలు తెలియనప్పటికీ లోపల కూర్చున్న ప్రయాణికులంతా కూడా సురక్షితంగా ఉన్నారని తెలుస్తుంది. అయితే ప్రస్తుతం ఈ కథనంలో మారుతీ డిజైర్ యాక్సిడెంట్ గురించి ప్రముఖంగా చర్చించడానికి ప్రధాన కారణం, గ్లోబల్ %చీజూూ% నుండి 5-స్టార్ సేఫ్టీ రేటింగ్‌ను సాధించిన మారుతీ తొలి కారుగా గుర్తింపు పొందిన డిజైర్ ప్రమాదంలో దాని ముందు కుడి భాగం బాగా దెబ్బతింది. దీంతో ఇప్పుడు దీని నాణ్యత గురించి మాట్లాడుకోవాల్సి వచ్చింది. ఈ యాక్సిడెంట్ గురించిన పూర్తి వివరాలు తెలియనప్పటికీ దీనికి సంబంధించిన వీడియో తెగ వైరల్ అవుతుంది. కొత్త మారుతీ సుజుకీ డిజైర్ ఒక కాంక్రిట్‌ను ఢీ కొట్టినట్లు వీడియోను చూస్తే అర్థం అవుతుంది. ఈ యాక్సిడెంట్‌లో కారు కుడివైపున ఉన్నటు వంటి భాగం దెబ్బతింది. అలాగే ఎడమ వైపు భాగంలో ఇంధనం నింపే స్థలంలో కూడా కొంత దెబ్బతింది. బయట ప్రాంతంలో డ్యామేజ్ అయినప్పటికి లోపల ఏం కాలేదని తెలుస్తుంది. లోపల ఎయిర్‌బ్యాగులు తెరుచుకున్నట్లు వీడియోలో చూడవచ్చు. దీన్ని బట్టి కొత్త మారుతీ డిజైర్ ప్రమాద సమయంలో ఎయిర్‌బ్యాగుల



పనితీరు మెరగ్గానే ఉందని అర్థం అవుతుంది. ఈ కారణంగానే లోపల కూర్చున్న ప్రయాణికులు సురక్షితంగా ఉన్నారని తెలుస్తుంది. ఇటీవల గ్లోబల్ క్రాష్ టెస్ట్‌లో 5-స్టార్ సేఫ్టీ రేటింగ్ సాధించిన మారుతీ సుజుకీ తొలి కారుగా కొత్త డిజైర్ నిలిచింది. ఈ సెడాన్ భారతీయ మార్కెట్లో అత్యంత డిమాండ్ ఉన్న మోడల్. ప్రపంచవ్యాప్తంగా వాహనాల సేఫ్టీకి సంబంధించి నిర్వహించిన గ్లోబల్‌లో డిజైర్ కారును అన్ని విధాలుగా పరీక్షించగా, అన్నింటిలో కూడా మెరుగైన పెర్ఫామెన్స్ కనబరిచి 5-స్టార్ సేఫ్టీ రేటింగ్‌ను సాధించింది. ఈ కారు సేఫ్టీ ప్రమాణాలపై కంపెనీ ఎంతో నమ్మకం పెట్టుకుంది.




కరివేపాకు అందరికీ తెలిసిన మొక్క. రుచిని పెంచడానికి ఇది ప్రధానంగా కూరలలో ఉపయోగిస్తారు. ఇది ఆరోగ్య ప్రయోజనాల తో నిండిన మొక్క. అయితే, మీ అందాన్ని పెంచడానికి కరివేపాకు కూడా ఉపయోగపడుతుంది. కరివేపాకుతో మీరు ముఖ సమస్యల ను మాత్రమే కాకుండా అనేక చర్మ సమస్యలను కూడా వదిలించు కోవచ్చు. కరివేపాకులో చాలా ప్రయోజనకరమైన బ్యూటీ పదార్థాలు ఉన్నాయి. మీ అందం సమస్యలను పరిష్కరించడంలో కూడా ఇవి మీకు సహాయపడతాయి. మోకాలు మరియు చీలమండలపై ముదురు రంగు చాలా సాధారణ సౌందర్య సమస్యలలో ఒకటి. ఈ భాగాలు నీరసంగా, చీకటిగా ఉన్నా యని మీకు అనిపిస్తే, కరివేపాకు మీకు సహాయం చేస్తుంది. చేతులు మరియు మోకాళ్లపై బ్లాక్ హెడ్స్‌కు చికిత్స చేయడానికి కరివేపాకు ప్యాక్ ఎలా తయారు చేయాలో ఈ వ్యాసంలో మీరు చదువుకోవచ్చు. కర్రీ మాస్క్ కర్రీ మాస్క్ ఈ ముసుగుకు 8-9

# మోకాళ్లు.. మోచేతులపై బ్లాక్ కలర్ తొలగించే కరివేపాకు పేస్ట్



కరివేపాకు, 2 టేబుల్ స్పూన్ల నిమ్మరసం అవసరం. మొదట, కరివేపాకును బాగా వేయించాలి. పేస్ట్ స్థిరంగా ఉండటానికి రెండు టేబుల్ స్పూన్ల నిమ్మ రసం కలపండి. అవసరమైతే 2-3 చుక్కల రోజ్ వాటర్ జోడించండి. ఇది పూర్తయిన తర్వాత ఈ ముద్దను మీ మోకాలు మరియు చీలమండలపై సమానంగా వర్తించండి. సుమారు 10-15 నిమిషాలు అలాగే ఉంచి, తరువాత నీటితో శుభ్రం చేసుకోండి. చర్మం పొడిగా అనిపిస్తే, మాయిశ్చరైజర్ రాయండి. చర్మాన్ని మృదువుగా చేయడానికి చర్మాన్ని మృదువుగా చేయడానికి కరివేపాకు మీ చర్మా న్ని మృదువుగా చేయ డానికి కూడా ఉప యోగపడుతుంది. ఇందుకోసం 8-10 కరివేపాకు, 1 కప్పు ఆలివ్ ఆయిల్ తీసు కోండి. మొదట, కరివేపాకును బాగా వేయించాలి. ఒక గిన్నెలో ఆలివ్ ఆయిల్ వేసి ఈ పేస్ట్‌ని బాగా కలపాలి. దీన్ని మీ మోకాలు మరియు చీలమండలపై వర్తించండి.



## మొటిమలు అదృశ్యమయ్యేలా చేయడానికి

# అద్భుతమైన మార్గాలు!

వేసవి వచ్చింది. ఎండ ఎక్కువగా ఉంది. కాలిపో తున్న ఎండ కారణంగా చాలా మంది చర్మ సమస్యలతో బాధపడుతున్నారు. వేసవిలో చాలా మంది ప్రజలు బాధపడే ఒక చర్మ సమస్య ఉంటే, అది మొటిమలు. మీరు మీ ముఖం మీద మొటిమలు ఎక్కువగా వస్తున్నా మరియు మీ ముఖ సౌంద ర్యాన్ని నాశనం చేస్తున్నాయా? దీన్ని ఎలా నివారించాలో మీరు ఆలోచిస్తున్నారా? మొటి మలను వదిలించుకోవడానికి వివిధ సహజ మార్గాలు ఉన్నాయి. మనం ఇప్పుడు చూడబోయేది ఆహారాలు లేదా ఫేస్ మాస్క్‌ల గురించి కాదు. ఇది ఔషధ లక్షణాలతో నిండిన ఆకుల గురించి. అది కూడా మనకు తేలికగా లభించే ఆకులతో మొటిమలు అద్భుతంగా అదృశ్యమవుతాయి. మొటిమలను వదిలించుకోవ డానికి సహాయపడే ఆకులు ఏమిటి మరియు వాటిని ఎలా ఉపయోగించాలో ఇప్పుడు చూద్దాం. నిమ్మ గడ్డి / నిమ్మకాయ నిమ్మ గడ్డి / నిమ్మకాయ నిమ్మ గడ్డి శక్తివంతమైన యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉంది. అదనంగా, లెమోన్గ్రాస్ ఆయిల్‌లోని పదార్థమైన సిట్రాల్ చర్మాన్ని శుభ్రపరచడమే కాకుండా చర్మ వ్యాధులను నివారిస్తుంది. దాని కోసం, నూనెను కాటన్ బాల్‌లో నానబెట్టి, రాత్రి పడుకునే ముందు మొటిమలపై రాయండి. వేప ఆకులు వేప ఆకులు వేప ఆకులు ఒక సాంప్ర దాయ నివారణ. ఇది చర్మంలో స్రవించే అదనపు నూనెను నియంత్రిస్తుంది.

## కళ్ళ క్రింద నల్లటి వలయాలు

# తొలగించే పరిష్కారం



డార్క్ సర్కిల్స్ అనేది చర్మ సౌందర్యంలో ఒక సమస్య, ఇది చాలా మందికి అసహ్యకరమైనది. మీ కళ్ళ చుట్టూ ఉన్న చీకటి వృత్తాలు అనేక కారణాల వల్ల ఈ విధంగా కనిపిస్తాయి. చర్మం వయస్సుతో దాని స్థితిస్థాపక తను కోల్పోవడం ప్రారంభించి నప్పుడు, తేమను నిలుపుకునే సామర్థ్యం తగ్గుతుంది. అందువల్ల, అలాంటి మచ్చలు వయస్సుతో ఎక్కువగా కనిపిస్తా యి. కానీ కంప్యూటర్ ముందు కూర్చుని ఎక్కువసేపు పనిచేయడం, అనా రోగ్యకరమైన ఆహారం, ఒత్తిడి, ఎక్కువగా టీవీ చూడటం, నిద్రలేమి మరియు డీహైడ్రేషన్ ఇవన్నీ మీ కళ్ళ క్రింద నల్ల మచ్చలను కలిగిస్తాయి. ఇలాంటి సమస్య నుండి ఎలా తప్పించుకోవాలో మీరు ఎప్పుడైనా ఆలోచించారా? మేము పరిహారం చెబుతాము. రోజూ ఉపయోగించి నప్పుడు ఈ సహజ నివారణలు మీకు చాలా ప్రభావవంతంగా ఉంటాయి. కాబట్టి కళ్ళ క్రింద నల్లటి వలయాలను తగ్గించడానికి మీరు ఉపయోగించే కొన్ని సంప్రదాయ నివారణలు ఇక్కడ ఉన్నాయి.

కొబ్బరి నూనె: కొబ్బరి నూనె వల్ల కలిగే ప్రయోజనాలు చాలా ఉన్నాయి. ఇది అందరికీ సులభంగా ఉపయోగించగలది మరియు బ్యూటీ పెంచేది. మీ కళ్ళ క్రింద ఉన్న నల్లటి వృత్తాలను తొలగించడానికి కొబ్బరి నూనెను కూడా ఉపయోగించవచ్చు. ఇది కళ్ళ కింద ఉబ్బినట్లు కూడా నయం చేస్తుంది. మీరు చేయాల్సిందల్లా కొన్ని చుక్కల కొబ్బరి నూనెను కళ్ళ క్రింద అప్లై చేసి మర్దన చేయడం వల్ల నల్లటి వలయాలు తొలగిపోతాయి.

రాత్రి నిద్రించే ముందు ప్రతిరోజు ఇలా చేయండి. ముడతలు మరియు వృద్ధాప్య లక్షణాల నుండి బయటపడటానికి ఇదే చక్కటి మార్గంముడతలు మరియు వృద్ధాప్య లక్షణాల నుండి బయటపడటానికి ఇదే చక్కటి మార్గం బాదం నూనె బాదం నూనె బాదం నూనె చర్మాన్ని హైడ్రేట్ చేయడానికి మంచిది. ఇది కంటి క్రింద నల్లటి వలయాన్ని తగ్గించడానికి సహాయపడుతుంది. కళ్ళ దగ్గర ముడతలు తొలగించడంలో బాదం నూనె కూడా ప్రభావ వంతంగా ఉంటుంది. బాదం నూనెను తేనెతో కలపండి మరియు నల్లటి వల యాలు మరియు ఉబ్బినట్లు ఉండే చర్మాన్ని నివారించడానికి రాత్రి పూయండి. ల్యాప్ టాప్‌లు, కంప్యూటర్లు మరియు ఇతర ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల నుండి అధిక పని లేదా కాంతికి గురికావడం వల్ల కంటి అలసటను తొలగించడానికి మీరు రోజ్ వాటర్‌ను ఉపయోగించవచ్చు. అలసిపోయిన కళ్ళకు రోజ్ వాటర్ ఉద్దీపనగా పనిచేస్తుంది. పత్తిని తీసుకుని స్వచ్ఛమైన రోజ్ వాటర్ లో డిప్ చేయాలి. దీన్ని మీ కళ్ళపై 15 నిమిషాలు ఉంచండి. ఇది మీ కళ్ళ చుట్టూ ఉబ్బినట్లు తగ్గిస్తుంది. మీకు మైగ్రేన్ సమస్య ఉన్నప్పటికీ ఈ పరిహారం చాలా బాగుంది.

# నరసన్నకు మెండ్రేటి వెండి పుష్పాలహారం వితరణ



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** కోరుకొండ స్వయంభు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారికి మెండ్రేటి కుటుంబీకులు వెండి పుష్పాలహారాన్ని వితరణ చేశారు. గురువారం కోరుకొండ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి సన్నిధిలో దాతలు స్వామివారికి నిత్య కైంకర్యంలో అలంకరణ నిమిత్తం బొమ్మూరు రాజమహేంద్రవరం రూరల్ వాస్తవ్యులు మెండ్రేటి ఏలేశ్వరావు,మాతృమూర్తి మెండ్రేటి వెంకట రత్నకుమారి స్వామివారికి వెండి పుష్పాలహారాన్ని ఆలయ సిబ్బంది రాంజీ, అర్చకుల పెదపాటి గిరిధర్, ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమములో ఆలయ అర్చకులు పెదపాటి గిరిధర్, అన్నవరం దేవస్థానం సిబ్బంది టీఎస్ రాంజీ, జివిఎస్ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు స్నేహ స్ఫూర్తిని నింపుతాయి - రాజమండ్రి బార్ అసోసియేషన్ అధ్యక్షులు తవ్వల




**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు ప్రతి ఒక్కరిలో స్నేహస్ఫూర్తి నింపుతాయని రాజమండ్రి బార్ అసోసియేషన్ అధ్యక్షులు తవ్వల వీరేంద్రనాథ్ పేర్కొన్నారు. రాజమండ్రి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ కాశి శ్రీనివాసరావు పర్యవేక్షణలో గురువారం మహిళా న్యాయవాదులకు క్యారమ్స్ మరియు చెస్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అసోసియేషన్ అధ్యక్షులు తవ్వల వీరేంద్రనాథ్, ఉపాధ్యక్షులు నాగదేవర స్వర్ణ పాపా పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరేంద్రనాథ్ మాట్లాడుతూ న్యాయవాదుల్లో ఉన్నాయి క్రీడా ప్రతిభను వెలికి తీయాలన్న సదుద్దేశంతో ఈ పోటీలను నిర్వహిస్తున్నామన్నా రు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ ధర్నాలకోట వెంకటేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ సభ్యులు పద్మిని, పిట్ట చంద్రశేఖర్, న్యాయవాదులు దుండి ప్రభాకర్, రామలింగారెడ్డి, అరుణ, మాగాపు పద్మ, శకుంతల,ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా మహిళాసమైక్య అధ్యక్షురాలుగా కందికట్ల

## -నంద్యాల,కందికట్లకు బత్తుల సత్కారం



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:**
రాజానగరం నియోజకవర్గం జనసేనపార్టీ వీరమహిళ రాజానగరం మండల మహిళా సాధికార అధ్యక్షురాలు నంద్యాల లక్ష్మిని తూర్పుగోదావరి జిల్లా స్త్రీనిధి డైరెక్టర్ గా నియమించడం జరిగిందని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ తెలిపారు. గురువారం రాజానగరం రాయల్ కన్వర్షన్ హాల్లో నిర్వహించిన జనసేన సన్నాహక ఆత్మీయసభలో బత్తుల దంపతులు వెల్లడించారు. సీతానగరం మండల మహిళాసమాఖ్య అధ్యక్షురాలు దళిత వీరమహిళ కందికట్ల అరుణకుమారిని తూర్పుగోదావరి జిల్లా సమాఖ్య అధ్యక్షురాలిగా నియమించడం జరిగిందని బత్తుల దంపతులు తెలిపారు. ఈ సందర్భంగా ఇరువురిని రాజానగరం రాయల్ కన్వెన్షన్ హాల్ లో పూలమాలవేసి సాల్వతో ఘనంగా సత్కరించారు.

అనంతరం నూతనంగా ఎన్నికైన నంద్యాల,కందికట్ల బత్తుల దంపతులకు, జనసైనికులకు, వీర మహిళలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ నా సేన కోసం నా వంతు కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

# బనకచర్ల ప్రాజెక్ట్ పై చంద్రబాబు పునరాలోచన చేయాలి

**- మేధావులు మౌనం వీడాలి.**
**ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ ను కాపాడుకోవాలి..**
**- రాజకీయ విశ్లేషకులు మేడా శ్రీనివాస్..**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
చంద్రబాబు ఒక తరహా మోడీ రాజకీయ కుట్రలో ఇరుకుంటున్నారని, తద్వారా ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్ బుగ్గిపాలు కావటం ఖాయమని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి) వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ హెచ్చరిస్తున్నారు . విభజన హామీలకు సంబందించి ఆంధ్రప్రదేశ్ కు రావలసిన అనేక విషయాలను ప్రక్కన పెట్టి చంద్రబాబు బనకచర్ల ప్రాజెక్ట్ పై దృష్టి సారించటం చారిత్రిక తప్పిదం అవుతుంది. ముందుగా బనకచర్ల ప్రాజెక్ట్ ఎంత మేరకు రాష్ట్ర ప్రయోజనాలకు మేలు చేయగలదు అనే స్పష్టత చంద్రబాబు కూటమి సర్కార్ కు లేకపోయింది. సంపూర్ణ స్థాయిలో కేంద్రం నిధులతో పూర్తి చేయాల్సిన పోలవరం ప్రాజెక్ట్ ను నేటికి కేంద్రం నత్తనడక నడిపిస్తుంది అనటంలో ఏ మాత్రం సందేహం లేదు . ఉన్నపళంగా బనకచర్ల ప్రాజెక్ట్ ను కేంద్రం ఒత్తిడి మేరకు సుమారు 80 వేల కోట్లు వెచ్చించటం వెనుక మోడీ ,అమిత్ షా ల రాజకీయ కుట్ర దాగి వుంది. ప్రస్తుతానికి చంద్రబాబు బనకచర్ల ప్రాజెక్ట్ పై చెప్పే దానిలో వంశధార, నాగావాళి, గోదావరి, కృష్ణా , పెన్నా నదులు అనుసంధానం అని చెపుతున్నప్పటికి మోడీ, షాల రాజకీయ కుట్రలో భాగంగా భవిష్యత్ లో కావేరి నదికి గోదావరి జలాలను అనుసంధానం చేస్తే గోదావరి నది నీటి ఏడ్డడికి కారణం కావొచ్చును. తమిళనాడు , కర్ణాటక రాష్ట్రాల్లో మోడీ,షా ల రాజకీయ కుట్రను అమలు చేసి రాజకీయ లబ్ది పొందటమే అంతిమంగా బనకచర్ల ప్రాజెక్ట్ లక్ష్యం అని ఆంధ్రులారా ఆలోచించండి. ముందుగా



చంద్రబాబు పోలవరం ప్రాజెక్ట్ ఒరిజినల్ డి ఎ ఎమ్ ప్రకారం ఎత్తు 45.72 ప్రకారమే నిర్మాణ చర్యలు చేపట్టే విధంగా చంద్రబాబు కృషి చేయాలి . పోలవరం పునరావాసుల సమస్యలను యుద్ధ ప్రాతిప్రదికన పరిష్కరించాలి .ఆశాస్త్రియమైన బనకచర్ల ప్రాజెక్ట్ ప్రభావం ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ పై పడుతుంది. ప్రస్తుతానికి చంద్రబాబు చెబుతున్న నదుల అనుసంధానం ప్రకారం ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలకు నష్టం లేకపోయినప్పటికి భవిష్యత్ లో కావేరి నదికి అనుసంధానం జరిగితే మాత్రం ప్రప్రధానంగా గోదావరి నది ఏడారిగా మారినా ఆశ్చర్యం లేదు. గతంలో పోలవరం ప్రాజెక్ట్ మేరకు మిగులు జలాలు లేవని కేంద్ర జల సంఘం ఇచ్చిన నివేదికను చంద్రబాబు పరిశీలించక పోవటం బాధాకారం,గతంలో ఇచ్చంపల్లి నుండి కావేరి నదికి అనుసంధానం చేయండి అని కేసీఆర్ కోరినప్పటికి చత్తిశ్ఘడ్ సర్కార్ ప్రస్తుతానికి వారి వద్ద మిగులు జలాలు వున్నప్పటికి భవిష్యత్ లో మా రాష్ట్రం నష్టపోయే ప్రమాదం వుందని గమనించి ససేమిరా అన్న వాస్తవాన్ని చంద్రబాబు పరిశీలించాలి. అసలు చంద్రబాబు చెబుతున్న నదుల అనుసంధానికి సంబందించి ఒరిస్సా రాష్ట్ర ప్రభుత్వం యొక్క అనుమతి కూడా తప్పనిసరిగా అవసరం వుంది. ఆరాష్ట్ర ప్రయోజనాలను పణంగా పెట్టి చంద్రబాబు , మోడీ మాస్టర్ ప్లాన్ కు ఒరిస్సా సర్కార్ సహకరిస్తుందా ! ఆల్ మెట్టి నది ఎత్తు పెంచటం కారణంగా కృష్ణా నదికి ఏ స్థాయిలో నష్టం జరిగిందో భవిష్యత్ లో బనకచర్ల నుండి కావేరికి అనుసంధానం చేస్తే గోదావరికి తీవ్ర మైన నష్టం కలుగుతుంది . ఇదే జరిగితే ముందు ముందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నీటి సమస్యలకు కేంద్ర బిందువుగా మారుతుందని ఆంధ్రులు గమనించాలని ఆయన పేర్కొన్నారు . పోలవరంలో మిగులు జలాలు లేవని శాస్త్రీయంగా పరంగా కేంద్ర జల సంఘం నివేదిక సమర్పించినప్పటికీ పోలవరం నుండి బనకచర్ల కు నీళ్లను ఎలా తరలిస్తారో మిలియన్ డాలర్ల ప్రశ్నగా వుంది . బనకచర్లను బూచిగా చూపిస్తు ఆంధ్ర రాష్ట్రానికి భవిష్యత్ ప్రమాదం పొంచివున్నదని, జరిగే ప్రమాదాన్ని మేధావులు గ్రహించి జరగబోయే కుట్ర ద్రోహన్ని ఆపాలి . బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణ ఆలోచనపై చంద్రబాబు పునరాలోచ చేయాలి . బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణంపై సాధ్యా సాధ్యాలను అంచనాలు జరపాలని, ప్రభుత్వం జల నిష్ణాతుల కమిటీని నియమించాలని, చంద్రబాబు అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించి అభిప్రాయ సేకరణ జరపాలని, బనకచర్ల ప్రాజెక్ట్ చేపడితే ముందు ముందు కావేరి జలల కోసం తమిళనాడు, కర్ణాటక రాష్ట్ర మనోభావాల జాబితాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చేరినా ఆశ్చర్యం లేకపోదని అర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ ఆందోళన వ్యక్త పరిచారు.

# జీవో నెంబర్ 3లో షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం ప్రకటించాలి



- ఆదివాసీ జేఏసీ డిమాండ్.
- 2025 జనరల్ డిఎస్సి ప్రకటించాలి.
- తక్షణమే ట్రైబల్ అడ్వైజర్ కమిటీ ఏర్పాటు చేయాలి.
- ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు తక్షణమే విడుదల చేయాలి.
- ఆదివాసి యువతకు ట్రైకార్ రుణాలు మంజూరు చేయాలి.

**దేవీపట్నం, విశ్వం వాయిస్ న్యూస్:**
జీవో నెంబర్ 3లో షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం ప్రకటించాలి అని ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ డిమాండ్ చేశారు. శేఖర్ మాట్లాడుతూ షెడ్యూల్డ్ ప్రాంతంలో ఉన్న ఆదివాసీ పట్ట బద్రులకు జీవో నెంబర్ 3కు చట్టబద్ధత కల్పించి 100 శాతం ఉద్యోగాలు ఆదివాసి పట్ట బద్రులతోనే భర్తీ చేస్తామని అరకులో నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నెరవేర్చాలన్నారు. లేదా ట్రైబల్ అడ్వైజర్ కమిటీ (టి.ఏ.సి) ని తక్షణమే ఏర్పాటు చేసి షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం ప్రకటించి ఆదివాసి ప్రత్యేక డిఎస్సి ప్రకటించిన తర్వాతే 2025 జనరల్ డిఎస్సి ప్రకటించాలన్నారు. అలాగే ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు 50వేల కోట్లు విడుదల చేయాలన్నారు. ఆదివాసి యువత స్వయం అభివృద్ధికై ట్రైకార్ రుణాలు తక్షణమే మంజూరు చేయాలని, 1/70 చట్టంపై మొదలైన అంశాలపై అసెంబ్లీలో చర్చ జరపాలని డిమాండ్ చేశారు.

# ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సాయం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
నగరంలో ఆటో డ్రైవర్లతో పాటు వారి కుటుంబ సభ్యులకు కూడా యూనియన్ తరపున అండగా నిలబడతామని రాజమండ్రి ఆటో వర్కర్స్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్ వాసంశెట్టి గంగాధర్ తెలిపారు. స్థానిక దేవిచౌక్ లో ఉన్న ఆయన నివాసంలో గురువారం గోకవరం బస్టాండ్ ఆటో స్టాండ్ కి చెందిన వేదుల ఆనంద్ కుటుంబానికి 25 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక శేషయ్య మెట్టకు చెందిన గోకవరం బస్టాండ్ ఆటో స్టాండ్ డ్రైవర్ వేదుల ఆనంద్ కొంతకాలం క్రితం మృతి చెందారని, ఆ తర్వాత ఆయన తల్లి కూడా ఇప్పుడు మృతి చెందడంతో ఆమె పెద్ద కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఈ సాయాన్ని ఆటోస్టాండ్ తరపున అందిస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆటో స్టాండ్ ప్రెసిడెంట్ గుంపా శ్రీనివాస్ (మంజీరా), సెక్రటరీ ఎస్.కె శ్రీనివాస్, ఇతర ప్రతినిధులు యడ్లపల్లి మంగరాజు, పి దుర్గాప్రసాద్, అల్లంకి సుబ్రమణ్యం, వై సూరిబాబు, జె.రవి తదితరులు పాల్గొన్నారు.

# రైల్వేస్టేషన్ లో ప్రజా సమస్యలను పరిష్కరించాలి

## - రైల్వే అభివృద్ధి కమిటీలో వినతి





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
రైల్వేస్టేషన్ అభివృద్ధి కమిటీ, రైల్వే అధికారుల సమావేశం 1, 2ప్లాట్ ఫామ్స్ మరమత్తులు సత్వరం పూర్తవడంతో పాటు స్టేషన్ లో ఉన్న ప్రజాసమస్యలపై సమీక్ష చేసి,వాటి పరిష్కార మార్గాలను తెలుసుకున్నారు. ఎడ్వైజరీ బోర్డ్ మెంబర్స్ పివి. సబ్రహ్మణ్యం, యానాపు ఏసు, యం కృష్ణమాచార్యులు తంగెళ్ళ శ్రీనివాస్, పి సురేంద్ర, కారుమూరి సురేష్, చింతపల్లి సతీష్, బండి సత్య ప్రసాద్ కాలకూరు శ్రీనివాస్, స్టేషన్ మాష్టారు యస్ ఎన్ రంగరాజన్, సిటిఐ చంద్రమౌళీ, కళ్యాణ్ కుమార్ ఆర్పి ఎఫ్ యస్ ఐ లక్ష్మీ, తదితర అధికారులు పాల్గొన్నారు శానిటేషన్ సిబ్బంది పునర్నియామకానికి సత్వరం స్పందించాలని అధికారులను కోరారు. ముఖ్యంగా స్టేషన్ ఆవరణలో కుక్కల బెడద పై మున్సిఫల్ అధికారులతో చర్చించాల్సి ఉందన్నారు. దీనికి రైల్వే, మున్సిపాలిటీ వారు ఉమ్మడిగా స్పందించాలన్నారు.

స్టేషన్ పరిధిలో ప్రయాణీకుల సౌకర్యార్థం ప్రీపెయిడ్ బాత్రూంల ఏర్పాటు చేయాలని అభ్యర్థించారు. పార్కింగ్ వాహనాలు ఎండకు,వానకు గురైపాడైపోతు న్నాయి. ఇందుకు సరైన రక్షణ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ వినతులపై అధికారులు సానుకూలంగా స్పందించారు.

# జీతెలుగు డ్రామా జూనియర్స్ సీజన్-8 ఆడిషన్స్ మార్చి 9న, కాకినాడలో




**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్:**
ప్రతిభావంతులను ప్రోత్సహించేందుకు ఎల్లప్పుడూ ముందుండే ఛానల్ జీ తెలుగు. మట్టిలోని మాణిక్యాలను వెలికితీసి బుల్లితెరపై మెరిసే అవకాశం కల్పిస్తూ విజయవంతంగా కొనసాగుతున్న సక్సెస్ఫుల్ షో డ్రామా జూనియర్స్ సరికొత్త సీజన్తో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమైంది. తెలుగు రాష్ట్రాల్లోని చిన్నారుల్లో నటనా ప్రతిభను వెలుగులోకి తెచ్చే లక్ష్యంతో డ్రామాజూనియర్స్ సీజన్-8 ప్రారంభించేందుకు సన్నాహాలు ప్రారంభించింది. ఇప్పటికే విజయవంతంగా 7 సీజన్లను పూర్తి చేసుకున్న డ్రామా జూనియర్స్ మరో సీజన్తో తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా ప్రతిభగల పిల్లలని ఆడిషన్స్కి ఆహ్వానిస్తోంది. డ్రామా జూనియర్స్ సీజన్ 8 కోసం తెలుగు రాష్ట్రాల్లో నటనపై ఆసక్తిగల చిన్నారులకు అద్భుత అవకాశం అందిస్తోంది. 4 నుంచి 12 సంవత్సరాలవయస్సు గల పిల్లలు తమ ప్రతిభను నిరూపించుకునేందుకు చక్కని అవకాశం అందిస్తోంది జీతెలుగు. మీ పిల్లలకు నటనపై ఆసక్తి ఉంటే తప్పకుండా ప్రోత్సహించి వారి భవిష్యత్తు కుబాటలు వేయండి. విజయవంతంగా కొనసాగుతున్న జీ తెలుగు డ్రామా జూనియర్స్తో పాటు చక్కగా పాటలు పాడి అలరించే పిల్లలకోసం ఆన్గ్రౌండ్ ఆడిషన్స్ నిర్వహించనుంది. నటన, అద్భుతమైన డైలాగ్ డెలివరీ, మార్షల్ ఆర్ట్స్, మ్యాజిక్ లో ప్రవేశం ఉన్నపిల్లలకూ అద్భుత అవకాశం అందిస్తోంది. ఈ ఆడిషన్స్ ఆదివారం (మార్చి 9న) రోజు, వర్ణికఏసీ ఫంక్షన్ హాల్, కెనరాబ్యాంక్ ఎదురుగా, సుబ్బయ్య హొటల్ రోడ్, రమ్య హాస్పిటల్ జంక్షన్,కాకినాడ నందు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు నిర్వహించబడతాయి. ఏవైనా సందేహాలు ఉంటే ఈ 9032581717 నెంబర్ ను సంప్రదించవచ్చును అని ఒక ప్రకటనలో నిర్వాహకులు తెలిపారు.

# పంచాయతీల్లో తడి పొడి చెత్త సేకరణపై ముమ్మర అవగాహన

## జిల్లాలో 150 గ్రామ పంచాయతీలు ఎంపిక : డిపిఓ శాంతామణి



**కడియం, విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు గ్రామ పంచాయతీల ద్వారా ఇంటింటికి తడి పొడి చెత్త సేకరణకు సంబంధించి ముమ్మర అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తూర్పుగోదావరి జిల్లా పంచాయతీ అధికారిణి వి. శాంతామణి తెలిపారు. గురువారం ఆమె రాజమహేంద్రవరం డివిజన్ పంచాయతీ అధికారిణి ఎమ్. నాగలత తో కలిసి కడియం మండలం లోని వేమగిరి, కడియం, జేగురుపాడు, మురమండ, దుళ్ల,వీరవరం, కడియపుసావరం గ్రామాలను పర్యటించారు. ఆయా గ్రామాల్లో తడి పొడి చెత్త సేకరణకు సంబంధించి నిర్వహిస్తున్న ఇంటింటికి అవగాహన కార్యక్రమాన్ని పరిశీలించారు. అలాగే ఆయా గ్రామాల్లో ఉన్న చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను పరిశీలించారు. ఆయా కేంద్రాల పనితీరును మెరుగుపరిచేందుకు సంబంధిత గ్రామ కార్యదర్శిలకు డిపీవొ,డిఎల్పీవొలు తగు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా డిపివొ శాంతామణి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 150 గ్రామ పంచాయతీలను ఐవిఆర్ఎస్ (ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టమ్) కు రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసిందన్నారు. ఈనెల మూడో వారం నుండి ఈ సిస్టమ్ ద్వారా ప్రభుత్వం నేరుగా ఆయా ఇంటి యజమాలకు ఫోన్ చేసి ప్రజాభిప్రాయ సేకరణ తీసుకుంటారన్నారు. గ్రామాల్లో తడి పొడి చెత్త సేకరణ ఏ విధంగా జరుగుతుంది అలాగే చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం పనితీరు ఎలా ఉంది అనే అంశాలను ప్రభుత్వం నేరుగా ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరిస్తున్నట్లు వివరించారు. అందువల్ల ఈ చెత్త సేకరణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శుల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కడియం మండల పంచాయతీ విస్తరణాధికారి ఎస్ వి రాంప్రసాద్,గ్రేడ్ 1 కార్యదర్శిలు రూప్ చంద్, ఎ. శ్రీనివాసరావు, శ్రీనివాస్ రెడ్డి, ఆర్. సత్యనారాయణ, వెంకటలక్ష్మి తదితరులు ఉన్నారు.

## స్వర్ణాంధ్ర రాంబాబుకి అంతర్జాతీయ ఇన్నర్ వీల్ క్లబ్

# డొక్కా సీతమ్మ నిత్య అన్నదాన అవార్డు

**- రాంబాబు కృషి అభినందనీయం**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
రాజమండ్రి కేంద్రంగా 27 సంవత్సరాలుగా వృద్ధులు, అనాథలు, నిరాశ్రయుల కోసం భోజనం, నివాస వసతి సౌకర్యాలు కల్పిస్తూ సామాజిక సేవలో ఆదర్శంగా నిలిచిన స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమ నిర్వాహకులు లైన్ డాక్టర్ గుబ్బల రాంబాబు కు అంతర్జాతీయ ఇన్నర్ వీల్ క్లబ్ రాజమండ్రి వారిచే డొక్కా సీతమ్మ నిత్య అన్నదాన అవార్డును జిల్లా చైర్మన్ ఏ.లక్ష్మీ శ్రీనివాస్ చేతుల మీదుగా అందించారు. గురువారం ఉదయం స్థానిక లాలాచెరువులో గల స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమ ప్రాంగణంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు . ఇన్నర్ వీల్ క్లబ్ పూర్వపు జిల్లా చైర్మన్ పి.లక్ష్మీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇన్నర్ వీల్ క్లబ్ రాజమండ్రి కార్యవర్గం రాంబాబును అవార్డుకి ఎంపిక చేసినట్లు తెలిపారు .ఈ సందర్భంగా (విజయనగరానికి చెందిన) ఇన్నర్ వీల్ క్లబ్ జిల్లా చైర్మన్ మాట్లాడుతూ అనార్తులు వద్దకే అన్నదానం కార్యక్రమం ఐక్యరాజ్యసమితి సూచించిన అంతరాజతీయ సేవా కార్యక్రమాల్లో అతి ముఖ్యమైనదని అన్నారు. నిరాశ్రయులు అవసరార్థుల కోసం నిత్యాన్నదానం అందిస్తున్న స్వర్ణాంధ్ర రాంబాబుకు అవార్డును అందజేయడం సముచితంగా ఉందన్నారు. ఈ సందర్భంగా రాజమండ్రి ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు రాంబాబును సత్కరించి అవార్డు జ్ఞాపికను బహుకరించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ స్వర్ణాంధ్ర ఉచిత అన్నదాన సేవలకు సహకరిస్తున్న దాతలకు స్వర్ణాంధ్ర సిబ్బందికి భోజనం స్వీకరిస్తున్న లబ్ధిదారులకు కృతజ్ఞతలు తెలిపారు. అన్నదాన సేవలు ద్వారా ఆదర్శంగా నిలిచిన డొక్కా సీతమ్మ పేరు మీద అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందన్నారు .తనకు వచ్చిన అవార్డు స్వర్ణాంధ్ర సేవా కార్యక్రమాల్లో భాగస్వాములైన వారందరికీ అంకితం చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ జిల్లా కోశాధికారి సౌందర్య, కార్యదర్శి తులసి లక్ష్మి, విశ్రాంత పశుసంవర్ధక వైద్య అధికారి మాటూరి రామ కోటేశ్వరరావు, ఎస్ వి వి సత్యనారాయణ, (బాబు సార్) ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు, స్వర్ణాంధ్ర సిబ్బంది పాల్గొన్నారు.



## చలో విజయవాడ జయప్రదం చేయండి

**పెదబయలు విశ్వం వాయిస్ న్యూస్**

ఆశాలు, సిహెచ్‌డబ్ల్యుల దీర్ఘకాలికమైన సమస్యలు వెంటనే పరిష్కరిం చాలని ఈనెల6న చలో విజయ వాడ ఆందోళన జయప్రదం చేయాలని సిఐటియు అల్లూరి జిల్లా ఉపాధ్యక్షులు బొండా సన్నిబాబు పిలు పునిచ్చారు బుధవారం నిర్వహించిన సన్నాహక సమావేశంలో మాట్లా డుతూ, పెదబయలు మండలంలో 384 గ్రామాల్లో ఆశ, సిహెచ్‌డబ్ల్యు వర్కర్లు, సంవత్సరాల నుంచి పనిచేస్తున్నారని, వీరి సమస్యలను ప్రభు త్వాలు పట్టించుకోవడం లేదన్నారు.కనీస వేతనాల అమలు, ఉద్యోగ భద్రత కల్పన రిటైర్మెం ట్ బెనిఫిట్ రూ.1.50లక్షలు చెల్లింపు, మహిళలకు ప్రసూ తి సెలవులు మంజూరు, కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను ఆశ వర్కర్లుగా మార్పు, అర్హులకు ఎఎన్ఎం శిక్షణనిచ్చి ఆయా పోస్టుల్లో భర్తీ చేయడం వంటి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుక ఆందోళన చేపడుతున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘ మండల అధ్యక్షులు బొండా గంగాధరం, సిహెచ్‌డబ్ల్యు యూనియన్ నాయ కులు లకె,లక్ష్మి, కొండమ్మ పాల్గొన్నారు.

## మెరుగైన వైద్యసేవలు అందించండి

**చింతపల్లి విశ్వం వాయిస్ న్యూస్**వేసవి సీజన్‌లో వడదెబ్బ, సీజనల్‌గా ప్రబలే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అల్లూరి జిల్లా ప్రాంతీయ ఆసుపత్రుల సమన్వయ అధికారిణి కె.లక్ష్మి అన్నారు. బుధవారం చింతపల్లి ప్రాంతీయ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఇంద్ర ప్రియాంక మాట్లాడారు.

వార్డులను సంద ర్శించి, వివిధ వ్యాధులతో బాధపడుతున్న రోగుల వద్దకు వెళ్లి వారికి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసు కున్నారు. ల్యాబ్ టెక్నీషియన్ గదిని సందర్శించి రోజుకు ఎంత మందికి రక్త పరీక్షలు చేస్తున్నారని, ఏయే వ్యాధుల నిర్ధారణ అవుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. అనం తరం ఆసుపత్రి రికార్డులను పరిశీలించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ ఆసుపత్రిని సందర్శించి, ఇక్కడి సమస్యలను తెలుసుకున్నానని వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. నూతనంగా నిర్మించనున్న వంద పడ కల ఆసుపత్రి ప్రాంతాన్ని సందర్శించి కాంట్రాక్టర్‌తో మాట్లాడి, పనులను వేగవంతం చేసి పూర్తిచేయాలన్నారు. ప్రాంతీయ ఆసుపత్రిలో స్పెషలిస్ట్ వైద్యాధికారుల నియామకానికి వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ దృష్టికి తీసుకెళ్ల నున్నట్లు తెలిపారు.



### కూనవరం మేజర్ పంచాయతీ లో

# అవినీతిపై వచ్చిన ఆరోపణలు అవాస్తవం

### సర్పంచ్ మల్లంపల్లి హేమంత్

**కూనవరం విశ్వం వాయిస్ న్యూస్**

అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలంలోని కూనవరం మేజర్ పంచాయతీలో గత కొన్ని రోజులుగా కూనవరం పంచాయతీ మీద వస్తున్న వార్తా కథనాలు , పూర్తిగా అవాస్తవం. గతంలో ఎన్నడూ లేని విధంగా పంచాయతీ అభివృద్ధి పనులు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో చేస్తుంటే చూసి ఓర్వలేని వాళ్ళు చేసే పని. అని కూనవరం మేజర్ పంచాయతీ సర్పంచ్ మల్లంపల్లి హేమంత్ గాంధీ అన్నారు. శబరి గోదావరి సంఘమ ప్రాంతంలో ఉన్న కూనవరం ప్రతి సంవత్సరం వచ్చే వరద ఎన్నిసార్లు వస్తుందో తెలుసు, ప్రతిసారి వచ్చే వరదకు ఎన్నిసార్లు పారిశుధ్యం చేపించ వలసిన అవసరం ఉంటుందో కూనవరం ప్రజానీకానికి తెలుసు. 2022లో గోదావరి వరదలు వచ్చి కూనవరం టేకులబోరు ప్రాంతమంతా పూర్తిగా బురదమయం అయిపోయింది. అలా ప్రతిసారి అనేకమార్లు వరద వచ్చింది. ఎన్నిసార్లు మోటర్లు కాలిపోయాయి. ఎన్నిసార్లు వరద రావడం శుభ్రం చేయడం మళ్లీ వరదరావడం అందరికీ తెలియనిది కాదు. నేను సర్పంచ్ గా ఉన్న సమయంలోనే రుద్రం కోట కూనవరం పడవ రేవు పాట అధికంగా పోగలిగింది. ఆ అధికంగా పోయిన మొత్తం ఒక కూనవరానికి మాత్రమే



కాదు రుద్రం కోటకి సగం కూనవరానికి సగం రెండు ఊర్లకు సంబంధించిన పడవ రేవు పాట కూనవరానికి మాత్రమే వర్తిస్తుందని వార్త కథనాల్లో ప్రచురించడం తప్పు. అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కూనవరం వచ్చినప్పుడు పారిశుధ్యానికి అయిన ఖర్చు, ఆ తర్వాత వచ్చిన గోదావరి లకు అయిన ఖర్చు పంచాయతీ నుండి తీసినదే. ఎటువంటి విపత్తు నిధులు రాలేదు. ఇక 14,15 ఆర్థిక సంఘం నిధుల నుండి 30 లక్షల రూపాయలు పాత కరెంట్ బిల్లు బకాయిలు అప్పటి గవర్నమెంటు తీసుకుంది. ప్రతిదీ పాయింట్ టు పాయింట్ లెక్క ఉంది తప్ప ఇక్కడ ఎటువంటి దోపిడీ జరగలేదు. సమాచార హక్కు చట్టం ప్రకారం ఆర్టిఏ వేసిన పై అధికారులు ధ్రువీకరించారు. పంచాయితీ ఆర్ అండ్ ఆర్ గ్రామ సభలకు అయ్యే ఖర్చు కూడా భరించాము. పంచాయతీ గురించి ఎవరికైనా పత్రికా సోదరులకు అనుమానం ఉంటే ముందు మమ్మల్ని సంప్రదించి అడిగి తెలుసుకుని రాయాలి తప్ప తెలుసుకోకుండా రాసి ఇబ్బంది పెట్టకూడదు. నేను పవన్ కళ్యాణ్ గారి సిద్ధాంతాలు ఫాలో అవుతాను. తప్పు చేయను. నాది తప్పు అని నిరూపిస్తే ఏం చేయడానికి అయినా సిద్ధపడతాను అని ఆయన అన్నారు. కొంతమంది కావాలనే కూటమి ప్రభుత్వం పై విషం చిమ్ముతున్నారు. ఈ విషయంపై మా పై నాయకుల దగ్గర ప్రస్తావించాం. కచ్చితంగా వారిపై తగిన చర్యలు తీసుకుంటాం. ఈ ఏజెన్సీ ఏరియాలో నాన్ ట్రైబ్ కి సర్పంచ్ గా అవకాశం వచ్చినందున, వచ్చిన అవకాశాన్ని అభివృద్ధి వైపు మేము మలుచుతున్నందున, చూసి ఓర్వలేని వారు చేసిన పని. ఇకమీదట అభివృద్ధి పనులు అన్ని జరుగుతాయి. ఎవరైనా లెక్కలు కావాలంటే సర్పంచ్ గా నా దగ్గరకు రండి! అని కూనవరం సర్పంచ్ మల్లంపల్లి హేమంత్ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.

### చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల

## విద్యార్థుల పారిశ్రామిక సందర్శన





**చింతూరు, విశ్వం వాయిస్ న్యూస్:** చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు పరిశ్రమలు కర్మాగారాల పట్ల అవగాహన కల్పించట కొరకు మోతుగూడెంలోని ఎ పి జనుకో విద్యుత్ తయారీ కేంద్రానికి వెళ్లినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రత్న మాణిక్యం తెలియజేశారు. ఈ సందర్శనకు సమన్వయ కర్తగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ముల్లి శేఖర్ విద్యార్థులకు విద్యుత్ తయారీ విధానం పై అవగాహన కల్పించారు. ఎ పి జనుకో ఇంజనీర్లు విద్యార్థులను విద్యుత్ ఉత్పత్తి కేంద్రం లోనికి తీసికువెళ్లి తయారీలోని వివిధ దశలను, విద్యుత్ సరఫరా మార్గాలను కూలంకుషంగా వివరించారు. తరువాత విధ్యార్థిని విధ్యార్థులు పోర్ భే జలాశయం మరియు పొల్లూరు జలపాతం సందర్శించారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు యస్ అప్పనమ్మ,కె. శైలజ జి.హారతి,యన్.రమేష్, యం. చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# జగన్ మాటలు హాస్యాస్పదం



### తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి షేక్.అబ్దుల్ అజీమ్

**ఒంగోలు, విశ్వం వాయిస్ న్యూస్:**

ప్రతిపక్షం మాకు కాకుండా ఎవరికి ఇస్తారు. అంటూ జగన్ మీడియా ముందు మాట్లాడటం అతనిలోని అహంకారాన్ని బయటపెట్టిందని అజీమ్ అన్నారు. తనకు బలం లేదనిరాదని తెలిసి కూడా ప్రతిపక్ష హోదా కోరడం ఇంట్లో కూర్చొని ప్రెస్‌మీట్‌లు పెట్టినంత మాత్రాన అబద్ధాలు నిజా లు కాలే వన్న సంగతి ఆయన తెలుసుకోవాలన్నారు.ఆనాడు 23 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు కాబట్టి సభలో ప్రతిపక్ష హోదా లభించింది అంత కానీ అందులో జగన్మోహన్ రెడ్డి దయాదక్షిణలు ఏంలేవు అన్నారు. తెలుగు దేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి షేక్.అబ్దుల్ అజీమ్ .ప్రజలు వైసిపికి ఇప్పుడు 11 సీట్లు మాత్రమే ఇచ్చారు. కనీసం 18 మంది ఎమ్మెల్యేలు లేకుండా సభలో హోదా కోరటం అత్యాశ అవుతుందన్నారు ప్రజాతీపులు గౌరవించి ప్రజల కోసం పోరాడాల్సిన బాధ్యత పార్టీలదని ఆ మాత్రం జ్ఞానం జగన్‌కి లేకపోవడం బాధాకర మన్నారు.తమకు లేని అధికారాన్ని జగన్ కోరుకుంటున్నారని అబ్దుల్ అజీమ్ ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా తీరు మారకపోతే ఇప్పుడు వచ్చిన ఆ 11 రాబోవు కాలంలో 1 పరిమితమై వైఎస్ఆర్ పార్టీ బంగాళాఖాతంలో కలుస్తుందని చెప్పారు.

### నేటి నుండి హొసన్నా మినిస్ట్రీస్

## 48వ గుడారాల పండుగలు

### లేమల్లె లో మార్చి 6 నుండి 9 వ తేదీ వరకు

**గుంటూరు, విశ్వం వాయిస్ న్యూస్:**

బ్రదర్ యేసన్న కి దేవుడు వాగ్దాన రీతిగా బయలుపరిచి సకల జనులకు సువార్తను ప్రకటించాలనే ఉద్దేశంతో దేవుని యొక్క వాగ్దాన నెరవేర్పుకై 48 సంవత్సరాల క్రితం గుంటూరు గోరంట్లలో గుడారాల పండుగను ప్రారంభించి ప్రతి సంవత్సరం అనేకమందికి దేవుని సువార్తను అందిస్తూ ఆధ్యాత్మికంగా మరింత బలపడేందుకు గుడారాల పండు గలు నిర్వహిస్తున్నట్లు గుడారాల పండుగలు నిర్వాహకులు పాస్టర్ అబ్రహం, పాస్టర్ జాన్ వెస్లీ, పాస్టర్ రమేష్, పాస్టర్ ఫ్రెడ్రిక్ పాల్, పాస్టర్ అనిల్ కుమార్ తెలిపారు. 2025 మార్చి 6వ తేదీ నుండి 9వ తేదీ వరకు బ్రదర్ యేసన్న దేవుని వాగ్దానుసారం మొదటి సంఘాన్ని నిర్మించి సువార్తను ప్రకటించిన ప్రాంతమైన గుంటూరు జిల్లా అమరావతి మండలం లేమల్లె గ్రామంలో హొసన్న మినిస్ట్రీస్ సొంత స్థలము అయిన లేమల్లె ప్రాంతంలోని హొసన్నా దయాక్షేత్రము నందు 48వ గుడారాల పండుగ నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాటు చేసినట్లు బ్రదర్ అనిల్ కుమార్ బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో



తెలియజేశారు. ఈ సభలను ఈ సంవత్సరం నుండి తమ సొంత ప్రాంగణంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గుడారాల పండుగలలో హొసన్నా మినిస్ట్రీస్ కు సంబంధించిన దైవజనులు దేవుని వాక్యాన్ని అందిస్తారని అదేవిధంగా విశ్వాసాన్ని బలపరుస్తూ విశ్వాసుల మనోధైర్యాన్ని నూతన ఉత్సాహాన్ని పెంపొందించే విధంగా రూపొందించిన నూతన పాటల సీడీలు ఆవిష్కరిస్తారని తెలిపారు. ముఖ్యంగా ఈ గుడారాల పండుగలకు వివిధ రాష్ట్రాల నుండి మాత్రమే కాకుండా విదేశాల నుండి కూడా పాస్టర్లు విశ్వాసులు భక్తులు వేల సంఖ్యలో పాల్గొని దైవ ఆశీస్సులు పొందుతారని తెలిపారు.

# ఘనంగా మహిళా దినోత్సవం జరపండి

**పాడేరు, విశ్వం వాయిస్ న్యూస్:**

ఈనెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని జిల్లాజాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎంజె. అభిషేక్ గౌడఆదేశించారు. బుధవారం కలక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో సమావేశంలో మాట్లాడుతూ, నియోజకవర్గం, ఐటిడిఎ, మండలస్థాయిలోమహిళా దినోత్సవాన్ని నిర్వహించాలని సూచిం చారు. జిల్లా ప్రధాన కేంద్రంలో కనీసం మూడు వేల మందితో సమావేశం ఏర్పాటు చేయాలని, వివిధ రంగాలలో నిష్ణాతులను, ఉత్తమ సేవలు అందించిన వారిని గుర్తించి సత్కరించాలని సూచించారు. వివిధ పథకా లకు లబ్ధిదారులను గుర్తించి వారికి బ్యాంక్ లింకేజీ, రుణాల మంజూరు ఉత్తర్వులు, చెక్కులు అందజేయాలన్నారు. రాష్ట్రస్థాయిలో మహిళా దినో త్సవ వేడుకల్లో ముఖ్యమంతి ప్రసంగాన్ని ప్రత్యక్షంగా వినిపించేందుకు మం డలస్థాయిలో ఎంపిడిఒలు, జిల్లా కేంద్రంలోనూ తగు



ఏర్పాట్లు చేయాన్నారు. ఆయా కార్యక్రమాలలో పెద్ద ఎత్తున మహిళలను భాగస్వామ్యం చేయాలన్నారు.

ముఖ్యంగా ప్రజా ప్రతినిధులను, మహిళా ప్రజా ప్రతినిధులను, వివిధ రంగాలలో విధులు నిర్వహిస్తున్న మహిళలు, ఎస్‌హెచ్‌జి మహిళలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలలో పని చేస్తున్న మహిళలు మహిళా దినోత్సవ వేడుకలలో పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలని, వారి విజయగాథలు వినిపించి అందర్నీ చైతన్య పరిచి మహిళా సాధికారత వైపు ప్రోత్సహించాలని జేసి కోరారు. ముందుగా అమరావతి నుండి రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖామంత్రి గుమ్మడి సంధ్యా రాణి వర్చువల్ విధానంలో మాట్లాడుతూ, మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని, మహిళా రక్షణ, భద్రత, సంక్షేమ, అభివద్ధి కార్యక్రమాలను వారికి తెలియజేయాలని సూచించారు. 8 నుంచి పైలట్ ప్రాజెక్ట్ గా ప్రారంభం కానున్న మహిళలకు టైలరింగ్ శిక్షణపై అవగాహన కల్పించి, వారికి కలిగే ప్రయోజనాలను వివరించాల న్నారు. సమావేశంలో డిఆర్ఓ కే. పద్మలత, ఐసిడిఎస్, డిఆర్ డిఎల పిడిలు ఎన్.సూర్యలక్ష్మి, వి. మురళి, గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు ఎల్. రజని, డిఎంహెచ్ఓ డాక్టర్ జమాల్ బాషా, ఎల్‌డి ఎం.మోతు నాయుడు, పరిశ్రమల అధికారి జి. రవిశంకర్, డిపిఆర్ఓ పి. గోవింద రాజులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**అరకు, విశ్వం వాయిస్ న్యూస్:**

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉమెన్ ఎంప వర్మెంట్స్ ఆధ్వర్యంలో మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఈరోజు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె భరత్ కుమార్ నాయక్ అధ్యక్షతన పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలను నిర్వహించినట్లు కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ పి సుందరి రాణి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉమెన్ ఎంపవ ర్మెంట్ సెల్ సభ్యులు వై విజయలక్ష్మి,ఎం అనిత కుమారి, కె అంబిక ఈ పోటీలలో 15మంది విద్యార్థులు



పాల్గొన్నారు.

గెలుపొందిన విజేతలకు మహిళా దినోత్సవం నాడు బహుమతి ప్రధానం ఉంటుందన్నారు.

## జైల్లో తక్కువ, బెయిల్ పై బయట ఉండే సీబీఐ దత్త పుత్రుడు జగన్



**నాడు జగన్ పరదాల్లో... నేడు పవన్ ప్రజల్లో**

**పవన్ కళ్యాణ్‌ను విమర్శించే స్థాయి జగన్‌కు లేదు**

**జనసేన పార్టీ సీనియర్ నాయకులు సుధా సాంబశివరావు**

**బెల్లంకొండ, విశ్వం వాయిస్ న్యూస్:**

జైల్లో తక్కువ బెయిల్ మీద బయట ఎక్కువ ఉండే 420, క్రిమినల్, సీబీఐ దత్తపుత్రుడు జగన్, జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను విమర్శించటం అంటే సూర్యుడిపై ఉమ్మి వేయడమేనని జనసేన పార్టీ పెదకూరపాడు నియోజకవర్గ సీనియర్ నాయకులు సుధా సాంబ శివరావు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. విలేకర్ల సాంబశివరావు మాట్లాడుతూ పవన్‌కల్యాణ్ పై జగన్ "ఆ మనిషికార్పొరేటర్‌కు ఎక్కువ, ఎమ్మెల్యేకు తక్కువ" అంటూ మాట్లాడటం జగన్ అహంకారానికి పరాకాష్ట అని, అం దుకే ప్రజలు ఆపార్టీకి 11 సీట్లు ఇచ్చి, కనీసం ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేశారని వెల్లడించారు.

ప్రజల్లో పవన్‌కళ్యాణ్..పరదాల్లోఉన్న జగన్..

కూటమి ప్రభుత్వం ఏర్పాటులో కీలక పాత్ర పోషించి, డిప్యూటీ సీఎంగా ప్రజా రంజక పాలన అందిస్తున్న పవన్ కళ్యాణ్‌పై జగన్ వ్యాఖ్యలు ఆయన దిగజారుడు తనానికి నిదర్శమని సుధా సాంబశివరావు అభివర్ణించారు. సార్వత్రిక ఎన్నికల్లో వంద శాతం స్ట్రైక్ రేట్ తో పోటీ చేసిన 21 శాసనసభ స్థానాలు, రెండు పార్లమెంట్ స్థానాలను కైవసం చేసుకున్న జనసేనాని పవన్‌కళ్యాణ్‌ను విమర్శించే అర్హత జగన్‌కు ఉందా అని ప్రశ్నించారు.

సినీ వాయిస్ CINEMA

## ప్రేమతో నిండిన
# 14 ఏళ్ల ప్రయాణం!



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ - అల్లు స్నేహ రెడ్డి పెళ్లి చేసుకొని 14 ఏళ్లు పూర్తి చేసుకున్నారు. వీరిద్దరి ప్రేమకథ ఫిల్మీ స్టోరీలా సాగినప్పటికీ, నిజ జీవితంలో ఎన్నో అందమైన క్షణాలను సృష్టించింది. 2011లో వైభవంగా జరిగిన ఈ వివాహానికి టాలీవుడ్ అంతా హాజరైంది. అ ప్ప టి న ుం చి ఇప్పటివరకు ఈ జంట కపుల్స్ గోల్స్ తో హ్యాపీగా ముందుకు సాగుతున్నారు. ఇక అల్లు అర్జున్ సినిమా ఇండస్ట్రీలోని బిజీ షెడ్యూల్ మధ్య కుటుంబానికి సమయం కేటాయిస్తూ, పర్ఫెక్ట్ ఫ్యామిలీ మ్యాన్ అని నిరూపిస్తున్నాడు. అల్లు అర్జున్, స్నేహ లవ్ స్టోరీ చాలా స్పెషల్ గా ఉంటుంది. సినీ బ్యాక్‌గ్రౌండ్ ఉన్న బన్నీకి, పూర్తిగా సినీ ప్రపంచానికి సంబంధం లేని స్నేహ రెడ్డి మధ్య ప్రేమ చిగురించిన విధానం సో స్పెషల్ అనే చెప్పాలి. ఒక ఫ్రెండ్ ద్వారా వీరి పరిచయం మొదలై, ప్రేమగా మారి, చివరికి పెళ్లికి దారి తీసింది. అప్పట్లో వీరి పెళ్లి టాలీవుడ్‌లో సంచలనం సృష్టించింది. తమ బంధాన్ని మరింత బలపరుచుకుంటూ, వివాహానంతరం కూడా ఇదే ప్రేమను కొనసాగిస్తూ, తమ ఫ్యామిలీని మరింత బలంగా నిలబెట్టుకున్నారు. ప్రస్తుతం బన్నీ కెరీర్ పుష్ప 2తో పాన్ ఇండియా స్థాయికి ఎదిగిన వేళ, ఆయన వ్యక్తిగత జీవితం కూడా అభిమానుల్లో ఆసక్తిని కలిగిస్తోంది. సినిమాల్లో ఎంతటి హై యాక్షన్ ఉంటుందో, తన కుటుంబ జీవితం కూడా అంతే ఫుల్ ఎనర్జీగా సాగుతోంది. ఇక అప్పుడప్పుడు కుటుంబంతో కలిసి వెకేషన్‌కు వెళ్లే ఈ జంట అందమైన ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేసుకుంటూ ఉంటారు. ఇప్పుడు మ్యారేజ్ యానివర్సరీ సందర్భంగా అభిమానులు వీరి జంటకు స్పెషల్ విషెస్ చెబుతున్నారు. అయాన్, అర్హ పుట్టిన తర్వాత ఈ జంట మరింత ఫ్యామిలీ బాండింగ్‌ను స్ట్రాంగ్ చేసుకున్నారు. పిల్లల్ని మెచ్చుకుంటూ, వారి ప్రతి చిన్న విషయంలో భాగస్వామ్యం అవుతూ, బన్నీ తన కుటుంబ జీవితం కూడా స్టైలిష్‌గా నడిపిస్తున్నారు. ముఖ్యంగా ఆయన తన కూతురు అర్హపై చూపించే ప్రేమ అందర్నీ ఆకర్షిస్తోంది. అల్లు అర్జున్ కెరీర్ పరంగా తాను పాన్ ఇండియా రేంజ్ లో కొనసాగుతున్న వేళ, స్నేహ మాత్రం తమ కుటుంబాన్ని స్ట్రాంగ్‌గా నిలబెడుతూ ముందుకు తీసుకెళ్తోంది. బన్నీ సక్సెస్ వెనుక స్నేహ పూర్తి మద్దతుగా నిలుస్తుంది. హెల్దీ రిలేషన్‌షిప్ ఎలా ఉండాలో ఈ జంట నిజంగా ఓ ఉదాహరణ. ప్రతి సందర్భాన్ని కలిసి సెలబ్రేట్ చేసుకుంటూ, ప్రేమను పంచుకుంటూ ముందుకు సాగుతున్నారు.

# శ్రుతిహాసన్ జీవిత కథ స్ఫూర్తితో సినిమా?

శ్రు తి హాసన్ నటించిన తొలి అంతర్జాతీయ చిత్రం %-%ది ఐ%-%. ఈ చిత్రానికి డాఫ్నే ష్మోన్ దర్శకత్వం వహించారు. ఫింగర్ ప్రింట్ కంటెంట్ నిర్మించింది. ఇటీవల ఫిఫ్త్ వెంచ్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఈ సినిమాని ప్రదర్శించారు. హర్రర్, సైన్స్ ఫిక్షన్, ఫాంటసీ సినిమాలను నిర్మించడం ఈ బ్యానర్ ప్రత్యేకత. తన ప్రాజెక్ట్ ది ఐ గురించి శ్రుతి హాసన్ మాట్లాడుతూ.. స్క్రిప్ట్ చదివిన క్షణంలోనే ఈ చిత్రం తన కోసమేనని భావించినట్టు తెలిపారు. ప్రేమ, జీవితం, చీకటి .. స్వీయ ఆవిష్కరణ ఇవన్నీ నా సినిమాలో ఉన్నాయి. ఈ కథ నన్ను ఆకర్షించడానికి కారణాలు ఇవే. నా వ్యక్తిగత జీవితంతోను ఇది కనెక్ట్ అయి ఉందని శ్రుతి హాసన్ అన్నారు. ది ఐ తెరనిండుగా భావోద్వేగాలు పలికించేందుకు ఆస్కారం ఉన్న సినిమా. అద్భుతమైన ప్రతిభావంతులైన పూర్తి మహిళా క్రియేటివ్ టీమ్‌తో పనిచేయడం ప్రాజెక్టుకు ప్రత్యేకతను ఆపాదించింది. ఈ అవకాశాన్ని నా దారిలోకి తీసుకురావడానికి విశ్వాన్ని మదించాను.. అని శ్రుతి తెలిపింది. గ్రీస్ నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కింది. దయానా (హాసన్ పోషించిన) భావోద్వేగ ప్రయాణాన్ని తెరపై అందంగా మలిచారు. తన దివంగత భర్త ఫెలిక్స్ చితాభస్మాన్ని మారుమూల ద్వీపంలో విసిరేసాక.. కథలో ట్విస్టులేమిటన్నది తెరపైనే చూడాలి. ఆ ఘటన తర్వాత ఒక రహస్య ఈవిల్ ఐ కంట్లో దయానా చిక్కుకుంటుంది. దుఃఖం, విధి, అతీంద్రియ శక్తుల ప్రయోగాలతో కలవరపెట్టే కథను తెరపై చూపారు. ఈ చిత్రానికి పలు అవార్డులు అందుకున్న ప్రముఖ రచయిత్రి ఎమిలీ స్క్రిప్ట్ రాశారు. మార్క్ రౌలీ (లాస్ట్ కింగ్‌డమ్, రోగ్ హీరోస్) , బ్రిటిష్ దిగ్గజాలు అన్నా సావ్వా - లిండా మార్లో కూడా కీలక పాత్రలు పోషించారు. యుకె ట్రైల్‌బ్లేజర్ మెలానీ డిక్స్ నిర్మించారు.



# నయన సెంటిమెంట్ బ్రేక్

న య ు న తా ర ప్రధాన పాత్రలో రానున్న మూకుతి అమ్మన్2 ఇవాళ పూజా కార్యక్రమాలతో లాంఛనంగా మొదలైంది. చెన్నైలో వేసిన భారీ సెట్‌లో ఈ సినిమా పూజా కార్యక్రమాలు జరుపుకుంది. ఈ కార్యక్రమంలో నయనతారతో పాటూ మీనా, ఖుష్బూ, రెజీనా పాల్గొనగా ప్రస్తుతం దానికి సంబంధించిన వీడియోలు నెట్టింట సందడి చేస్తున్నాయి. మామూలుగా సినిమా ఓపెనింగ్స్, ప్రమోషన్స్ కు దూరంగా ఉండే నయనతార ఈ సినిమా ఓపెనింగ్ కు హాజరవడం అందరినీ ఆశ్చర్యపరుస్తుంది. రజినీకాంత్, చిరంజీవి లాంటి స్టార్ హీరోలతో కలిసి నటించిన సినిమాల ప్రమోషన్స్ కు సైతం నయనతార ఎప్పుడు



హాజరైంది లేదు. కానీ ఈ మైథాలజీ మూవీ కోసం నయనతార తన సెంటిమెంట్‌ను పక్కన పెట్టి మరీ ఈ ఈవెంట్ లో పాల్గొంది. నయనతార ఇండస్ట్రీలోకి వచ్చి దాదాపు 22 ఏళ్లవుతోంది. ఇన్నేళ్ల కెరీర్లో ఎప్పుడూ నయన్ తను నటించిన సినిమాల ప్రమోషన్స్ కు వచ్చింది లేదు. సినిమా ఒప్పుకుని ప్రాజెక్టుకు సైన్ చేసినప్పుడే ప్రమోషన్స్ కు రాననే విషయాన్ని కూడా నయనతార అగ్రిమెంట్ లో స్పెషల్ గా మెన్షన్ చేస్తుందనే విషయం తెలిసిందే. అలాంటి నయన్ ఇప్పుడు ఈ సినిమా ఓపెనింగ్‌కు హాజరవడం వెనుక రీజనేంటని షాకవుతున్నారు. దీని వెనుక ఓ ఇంట్రెస్టింగ్ విషయం తెలుస్తోంది. అయితే ఈ పూజ జరిగింది కూడా సినిమా సెట్స్ లోనే. పూజా కార్యక్రమాలతో పాటూ సినిమా ఫస్ట్ షాట్ ను కూడా ఇవాళ షూట్ చేయాలని అనుకోవడం వల్లే నయనతార ఈ కార్యక్రమానికి హాజరైందని తెలుస్తోంది.

## దక్షిణాఫ్రికాకు
# 'చోకర్స్' శాపం



ముంబై, మార్చి 6, ఎక్స్‌ప్రెస్‌టుడే: పాపం సఫారీలది విషాద గాథ. ఆ జట్టుకు చోకర్స్ అనే ముద్రను పోగొట్టుకోవడానికి ఇంకెంతకాలం పడుతుందో, ఇంకెన్ని ఐసీసీ టోర్నమెంట్ లు అవసరమో తెలియట్లేదు! బడా మ్యాచుల్లో ఒత్తిడికి గురవ్వడం, ఓటమి పాలవ్వడం ఆ జట్టుకు శాపంగా మారిపోయింది. తాజాగా కూడా సౌతాఫ్రికా సెమీఫైనల్ లో న్యూజిలాండ్ పై ఓడిపోయింది. దీంతో మరో చెత్త రికార్డును మూటగట్టుకుంది.ఐసీసీ వన్డే టోర్నమెంట్ సెమీఫైనల్స్ లో 11 సార్లు అడుగుపెట్టిన సౌతాఫ్రికా జట్టు ఏకంగా తొమ్మిది సార్లు ఓటమిని అందుకుంది. కేవలం ఒక్క విజయాన్ని మాత్రమే ఖాతాలో వేసుకుంది. అది కూడా 1998 ఛాంపియన్స్ ట్రోఫీలో శ్రీలంకపై గెలిచింది. 1999 %జఔజ% ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్ టైగా నిలిచింది. గత పదేళ్ల కాలంలో చూస్తే 2014 టీ20 వరల్డ్ కప్ సెమీ ఫైనల్, 2015 ప్రపంచ కప్ సెమీ ఫైనల్, 2023 ప్రపంచ కప్ సెమీఫైనల్, 2024 టీ20 వరల్డ్ కప్ ఫైనల్, 2025 ఛాంపియన్స్ ట్రోఫీ సెమీఫైనల్ లో ఓడింది సౌతాఫ్రికా. ఛాంపియన్స్ ట్రోఫీ చరిత్రలో తొలి ఎడిషన్ 1998లో విజేతగా నిలిచిన సఫారీలు.. ఆ తర్వాత నుంచి విఫలమవుతూనే ఉన్నారు. 2000, 2002 ఛాంపియన్స్ ట్రోఫీ సీజన్లలో వరుసగా సెమీ ఫైనల్స్‌కు చేరుకున్న సౌతాఫ్రికా జట్టు రెండు సార్లు ఓటమిని అందుకుంది. 2006, 2013తో పాటు ఇప్పుడు 2025 సెమీఫైనల్ లోనూ ఓడిపోయింది. మొత్తంగా ఛాంపియన్స్ ట్రోఫీలో ఆరుసార్లు సెమీఫైనల్‌కు అర్హత సాధించిన సౌతాఫ్రికా ఐదు సార్లు ఓడి పోయింది. 1992లో సెమీఫైనల్స్‌లో ఇంగ్లాండ్ పై, 1999లో ఆస్ట్రేలియాపై, 2007లోనూ ఆస్ట్రేలియాపై, 2015లో న్యూజి లాండ్‌పై ఓటమిని అందుకుంది. గత పదేళ్ల కాలంలో చూస్తే 2014 టీ20 వరల్డ్ కప్ సెమీ ఫైనల్, 2015 ప్రపంచ కప్ సెమీ ఫైనల్, 2023 ప్రపంచ కప్ సెమీఫైనల్.

క్రీడా వాయిస్

## ఫైనల్‌లో గెలుపెవరిది?
# ఏ జట్టు బలంగా ఉంది?

ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో టీమిండియా, న్యూజిలాండ్ జట్లు తలపడనున్నాయి. ఈ మ్యాచ్ ఆదివారం భారత కాలమాన ప్రకారం మధ్యాహ్నం 2.30 గంటలకు దుబాయ్ లో జరగనుంది. ఈ సిరీస్‌లో టీమిండియా అపజయం లేకుండా ఫైనల్స్ కు చేరుకోగా.. కానీ న్యూజిలాండ్ జట్టు భారత్ చేతిలో పరాజయం పాలైంది. న్యూజిలాండ్ జట్టు బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ బలంగా ఉంది. నిజాని టీమిండియాపై ఒత్తిడి తెచ్చిన ఏకైక జట్టు కివీస్ కావడం గమనార్హం. న్యూజిలాండ్ జట్టులో కూడా నలుగురు అద్భుతమైన స్పిన్ బౌలర్లు ఉన్నారు. న్యూజిలాండ్ ఆటగాళ్లు కూడా బ్యాటింగ్‌లో రెచ్చిపోయి ఆడుతున్నారు. ఈ క్రమంలో ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠగా మారనుంది. ఏ జట్టు ఫైనల్ లో




గెలుస్తుందో అంచనా వేయడం కొంచెం కష్టమే.కానీ ఈ పరిస్థితిలో ఫైనల్ ఎలా ఉంటుందో సీఎస్కే మాజీ క్రికెటర్ అంబటి రాయుడు అంచనా వేశాడు. ఫైనల్ భారత్ కు కఠినమైన సవాలుగా ఉంటుందనడంలో ఎటువంటి సందేహం లేదని.. రెండు జట్లు బలంగా ఉన్నందున ఈ మ్యాచ్ అభిమానులకు ఒక విందుగా ఉంటుందని అంబటి రాయుడు చెప్పాడు. రెండు జట్లలోనూ మ్యాచ్ ఉన్నారని.. కానీ న్యూజిలాండ్ జట్టులో నలుగురు ఆటగాళ్లు మాత్రమే మ్యాచ్ విన్నర్లు అని చెప్పుకొచ్చాడు. కానీ భారత జట్టులో మొత్తం 11 మంది ఆటగాళ్లు మ్యాచ్ విన్నర్లేనని పేర్కొన్నాడు. అదనంగా ఇద్దరు ఆటగాళ్లకు అవకాశం లభించకుండా బయట కూర్చున్నారని తెలిపాడు.ఇది భారత జట్టు గెలిచేందుకు మంచి అవకాశాన్ని ఇస్తుందని రాయుడు చెప్పాడు. కానీ న్యూజిలాండ్ జట్టులో భారత్ కు ముప్పు కలిగించేది కెప్టెన్ మిచెల్ సాంట్నర్ అని తాను భావిస్తున్నానన్నాడు. సాంట్నర్ తన బౌలింగ్ తో ముఖ్యమైన వికెట్లు తీస్తాడని.. భారత ఆటగాళ్లను చాలా ఒత్తిడికి గురి చేస్తాడన్నాడు. అయితే భారత జట్టులో విరాట్ కోహ్లీ వంటి గొప్ప ఆటగాళ్లు ఉన్నారని.. భారత్ జట్టులోని సీనియర్లు న్యూజిలాండ్ బౌలింగ్ ను అద్భుతంగా ఎదుర్కొంటారని తాను భావిస్తున్నట్లు అంబటి రాయుడు అంచనా వేశాడు. మరి ఏం జరుగుతుందో వేచి చూడాల్సిందే.




# ఐపీఎల్ అత్యంత ఖరీదైన ప్లేయర్ అడ్రెస్ గల్లంతు

తన బ్యాటింగ్ తో ప్రత్యర్థులను భయపెట్టే ప్లేయర్ అతడు, జట్టును గెలిపించగలిగే ఇన్నింగ్స్ ఆడే సత్తా ఉన్న ఆటగాడు అతడు, ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ధరకు అమ్ముడుపోయిన క్రికెటర్ అతడు, బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో టాప్ బ్యాటర్స్ కోహ్లీ, రోహిత్ విఫలమైనా తన బ్యాట్‌తో మంచిగా రాణించాడతడు. అలాంటి అద్భుత ట్రాక్ రికార్డ్ ఉన్న ప్లేయర్ కు ఇప్పుడు ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో అవకాశం ఇవ్వకపోవడం, బెంచ్ కే పరిమితం చెయ్యడం క్రికెట్ అభిమానుల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే అర్థమైపోయి ఉంటుంది కదా.. ఎవరి గురించి మాట్లాడుకుంటున్నామో.. అతడే భారత స్టార్ వికెట్ కీపర్ కమ్ బ్యాటర్ రిషభ్ పంత్.ప్రస్తుతం జరుగుతోన్న ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో టీమిండియా అద్భుత ప్రదర్శన చేసి ఫైనల్‌కు దూసుకెళ్లింది. సెమీస్ లో ఆస్ట్రేలియాను ఓడించి తుది పోరుకు అర్హత సాధించింది. దీంతో టైటిల్ పోరులో న్యూజిలాండ్ తో తలపడనుంది. అయితే ఈ ప్రతిష్టాత్మక టోర్నీలో ఆటగాళ్ల ప్రదర్శన ఎలా ఉందనే విషయం కాసేపు పక్కనపెడితే.. క్రికెట్ అభిమానులంతా చర్చల్లా రిషభ్ పంత్ గురించే ఎక్కువ సాగుతోంది.




VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com